7న జిల్లాలో పాల్గొననున్న రాష్ట్ర మంత్రులు




16లో.. ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ సభాస్థలం పరిశీలన




వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 5, డిసెంబర్ 2024 16 పేజీలు

# భూ ప్రకంపనలు..








## తెలంగాణలోని పలు జిల్లాల్లో భూ ప్రకంపనలు

## రిక్టర్ స్కేల్‌పై 5.3గా భూకంప తీవ్రత

## భయంతో ఇళ్ల నుంచి జనం పరుగులు

## ఏపీలోని పలు ప్రాంతాల్లోనూ భూ ప్రకంపనలు

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త:** తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు స్థానికులను కలవరపాటుకు గురి చేశాయి. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉదయం భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. సుమారు మూడు సెకన్ల పాటు భూమి కంపించింది. ఉదయం 7.25 గంటల నుంచి 7.28 గంటల మధ్య భూమి కంపించింది. భూ ప్రకంపనలతో ప్రజలు ప్రాణభయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో అర్థం కాక హడలిపోయారు. ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండలోని కొన్ని ప్రాంతాలు, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, మంచిర్యాల, భద్రాద్రి జిల్లాల్లో భూ ప్రకంపనలు కనిపించాయి. ప్రధానంగా ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, చర్ల, చింతకాని, నాగులవంచ, మణుగూరు, భద్రాచలం ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి.



# జిల్లా యంత్రాంగం చేపట్టిన సహాయక చర్యలతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు



2లో..

జిల్లాలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కేంద్ర రాష్ట్రాల బృందం పర్యటన

**మహబూబాబాద్, ప్రభాతవార్త:** జిల్లాలో బుధవారం డిజాస్టర్ మేనేజ్మెంట్ కేంద్ర, రాష్ట్ర బృందం సభ్యులు పర్యటించారు. మొదట జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఈ సీజన్ లో వర్షాలు, వరదల వల్ల జిల్లాలో సంభవించిన నష్టాలను, అధికారులు చేపట్టిన సహాయక చర్యలను బృందం సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారీ వర్షాలు నేపథ్యంలో ముంపు ప్రభావిత మండలాల్లో పంట నష్టంతో పాటు దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వ్యవస్థ వంటివి ప్రాంతాల వారీగా వివరించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం చేపట్టిన సహాయక చర్యలను తెలిపారు.



# కేజీబీవీ- మోడల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

10లో..

- ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తిచేయాలి
- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

# నాసిరకం భోజనానికి నిర్వాహకులే బాధ్యులు

## శుభ్రత పాటించాలంటూ ఎమ్మెల్యే హెచ్చరిక

**చెన్నారావుపేట, ప్రభాతవార్త:** మద్యాహ్నాభోజనం నిర్వాహణలో నాణ్యత లోపిస్తే అందుకు నిర్వాహకులే బాధ్యులని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాలను ఎమ్మెల్యే బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. నేరుగా వంటశాల వద్దకు వెళ్లి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అలాగే వంటకు ఉపయోగించే సామాగ్రిని...



16లో..

# శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రీడలకు ప్రాధాన్యత ఉంది

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి.. పతకాలు సాధించాలి

## బీసీ వసతి గృహ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందించిన కలెక్టర్

*ఖమ్మం, డిసెంబర్ 4, ప్రభాత వార్త:*

క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో వసతిగృహాల విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రదానంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, విజేతలకు, జ్ఞాపికలు బహుమతులను ప్రదానం చేసి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖీ ముచ్చటించారు.. మీ అందరికీ అన్నగా చెప్పుతున్న అంటూ కలెక్టర్ మాట్లాడారు.. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలన్నారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీపడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో చదువు పైన శ్రద్ద పెట్టి లక్ష్యం లో విజయం సాధించాలన్నారు. నేటి తరం విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనన్నారు.పాఠశాల స్థాయిలోనే బాలికలు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడా ప్రతిభను బయటి ప్రపంచానికి పరిచయం చేసేందుకు క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నాకు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులంటే మక్కువ ఎక్కువని తెలిపారు. క్రీడల ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసునని కలెక్టర్ అన్నారు. క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. విజేతలకు పతకాలు అందజేసి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, పాల్గొన్నారు





## పూర్తికాని ఇండ్లకు సంబంధించి నిధుల ప్రతిపాదనలు సమర్పించాలి కలెక్టర్ ముజమ్మిల్

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్ల పై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

*ఖమ్మం, డిసెంబర్ 4, ప్రభాత వార్త:*

జిల్లాలో నిర్మాణాలు, వసతులు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇందిరమ్మ ఇళ్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 135 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి స్థాయిలో, సౌకర్యాలతో లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇట్టి ఇండ్లకు గుర్తించిన అర్హుల జాబితా నుండి, దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, నిరుపేద వారు ప్రాతిపదికన జాబితా ఎంపిక చేసి శనివారం లోగా అందజేయాలన్నారు. ఖమ్మం అర్బన్ లో నిర్మాణాలు పూర్తయి కేటాయింపుకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 4 ఇండ్లను ట్రాన్స జెండర్లకు ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. నిర్మాణాలు పూర్తయి, లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉండి, అర్హుల జాబితా సిద్ధం కాని ఇండ్లు 470 ఉన్నట్లు, వీటిలో స్వీకరించిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి, జాబితాను రెండు వారాల్లో సమర్పించాలన్నారు.ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, కనీస సౌకర్యాల కల్పన చేయాల్సిన ఇండ్లు జిల్లాలో 635 ఉన్నట్లు, ఇట్టి వాటిలో కనీస సౌకర్యాల కల్పనకు కావాల్సిన నిధులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.జిల్లాలో నిర్మాణాలు పూర్తికాక, వివిధ స్థాయిల్లో ఉన్న నిర్మాణాలు పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత నిర్మాణదారులతో మిగులు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులు గ్రౌండింగ్ అయి, పాక్షికంగా నిర్మాణాలు జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు జిల్లాలో 702 ఉన్నట్లు, వీటిని పూర్తికి నిధుల వివరాలు సమర్పించాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో రాజేశ్వరి, హౌజింగ్ ఇఇ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఆర్ టి మందులు క్రమం తప్పకుండా వాడాలి

### పౌష్టిక ఆహారం తీసుకోవాలి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతి బాయి,

*ఖమ్మం డిసెంబర్ 4, ప్రభాత వార్త:*

డిసెంబర్ 4వ తేదీన ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏ ఆర్ టి సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ప్రతి నిత్యం ఏ ఆర్ టి మందులు వాడుతూ వారి కుటుంబాన్ని జీవనం కొనసాగిస్తున్న వారికి ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి, డాక్టర్ పి వెంకటరమణ, అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లెప్రోసి, డాక్టర్ కిరణ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ ముఖ్య అతిథులుగా హాజరై మందులు క్రమం తప్పకుండా వాడుతున్న వారికి బహుమతులు అందించడం జరిగింది. అనంతరం డాక్టర్ బి. కళావతి బాయి, జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ఏ ఆర్ టి మందులు వాడుతున్న ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మందులు వాడి తమ జీవన కాలాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. ఏ ఆర్ టి మందులు వాడే వారు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్, డాక్టర్ మోహన్ రావు డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ జయ కుమార్, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సిబ్బంది డి సత్య కుమార్, మహమూద్ అలీ, టి వీరయ్య, ఎస్ రామకృష్ణ తిళిగి సెంటర్ సిబ్బంది, యన్. శంకర్, ప్రెసిడెంట్ ఆశా పాజిటివ్ పీపుల్ అసోసియేషన్, సిబ్బంది జనవాణి స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ ఏ సుందర్, జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ కొండల్ రావు, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ డిఆర్పి వి. శివయ్య తదితరులు పాల్గొన్నారు.




## భూ ప్రకంపనలు..

## భయంతో పరుగులు తీసిన జనం

మొదటిపేజీ తరువాయి

ఉదయం 7.25 గంటల సమయంలో భూప్రకంపనలు చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఉత్తరం నుంచి దక్షిణం, దక్షిణం నుంచి ఉత్తరానికి కొన్ని సెకన్ల పాటు భూమి కంపించినట్లు ప్రజలు తెలిపారు. హఠాత్తుగా భూమి కంపించటంతో వారు హడలిపోయారు. అసలేం జరగుతోందో అర్థం కాక.. భయంతో వణికిపోయారు. ముఖ్యంగా ఇంట్లో వంట సామాగ్రి, వస్తువులు ఉన్నట్లుండి కింద పడిపోవంతో ప్రజలు హడలిపోయారు. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. నగర పరిధిలోని వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, ఎర్రగడ్డ, బోరబండ పరిసర ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. దీంతో నగర ప్రజలు భయంతో వణికిపోయారు.ఏపీలోని కృష్ణా, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లోనూ భూమి స్వల్పంగా కంపించింది. ప్రధానంగా గోదావరి పరివాహక ప్రాంతంతో పాటుగా.. కోల్ బెల్ట్ ఏరియాలో ఎక్కువగా భూమి కంపించినట్లు అధికారులు చెపుతున్నారు. రికార్డు స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. భూమి లోపల 40 కి.మీ లోపల ఈ రేడియేషన్ ఉద్భవించి ఉంటుందని తెలిపారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్‌లోనూ భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. గడ్చిరౌలి జిల్లాలోని పలు ప్రాంతాల్లో స్వల్పంగా భూమి కంపించినట్లు స్థానికులు వెల్లడించారు. తెలంగాణలో భూకంపాలు రావటం చాలా అరుదు అని.. అటువంటింది 5.3 తీవ్రతతో భూమి కంపించటం పట్ల అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా యంత్రాంగం చేపట్టిన సహాయక చర్యలకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు

మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా వరద ముంపు ప్రాంతాల ప్రజలకు శాఖల వారీగా అప్రమత్తమై చేపట్టిన తక్షణ చర్యలు, వరదలు లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించిన విధానాలను జిల్లా అదనపు కలెక్టర్ డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం సభ్యులకు తెలిపారు. వరదల సమయంలో సహాయక చర్యలను చేపట్టేందుకు వినియోగించిన భారీ డ్రోన్లు, పుట్టీలు,పడవలు ఇతర పరికరాల గురించి తెలిపారు. వరదలు తగ్గిన తర్వాత నిర్వహించిన పారిశుద్ధ్య పనులు, పోలీసులు, వైద్యశాఖ తోడ్పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందించిన మార్గదర్శకాలను అదనపు కలెక్టర్ వివరించారు. వరదల వలన వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన నష్టాల అంచనాలను బృందం సభ్యులకు జిల్లా అధికార యంత్రాంగం వివరించింది. అనంతరం కేంద్ర బృందం సభ్యులు జిల్లాలోని వరద ముంపు గురైన మరిపెడ, డోర్నకల్, సీరోలు, చిన్నగూడురు, నెల్లికుదురు మండలాలలోని పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. జిల్లాకు వచ్చిన డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారుల బృందంలో , ప్రవీణ్, రవి, కుషాగ్ర, ఐశ్వర్య, ప్రదీప్ కుమార్, వరుణ్ కాకుడే, సాయిబాబా, పాల్ , ఐ షి ఉన్నారు. జిల్లా నుండి వారికి డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, ఏ.డి. సర్వే ల్యాండ్ అధికారి నరసింహ మూర్తి, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.ఎ.ఓ విజయ కుమారి, డి.హెచ్.ఓ మరియన్న మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## 19వ డివిజన్లో పారిశుద్ధ్య ముమ్మరం

**ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 4 ప్రభాత వార్త**

ఖమ్మం నగరంలోని 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని ఇంటింటి చెత్తను, చెట్ల కొమ్మలను ట్రాక్టర్ కి ఎత్తించడం జరిగినది. ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ జవాన్ నాగరాజు,పాషా, బాల, శివరాం, రాము, డివిజన్ మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు తీసుకరావడం కడియం పనితనానికి నిదర్శనం

*లింగాలఘణపురం, డిసెంబరు4 ప్రభాతవార్త :*



నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూలేని విధంగా నాలుగువందల కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు తీసుకరావడం ఎమ్మెల్యే కడియం శ్రీహరి పనితనానికి నిదర్శనం అని లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన బత్తిని అశోక్‌కుమార్ గౌడ్ గత ఎన్నికల్లో విజయం సాధించి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న శుభసందర్భంగా పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నవాబుపేట రిజర్వాయర్‌కు స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి వచ్చే కాలువ పనుల మరమ్మతులకు గాను సుమారు 147కోట్ల నిధులు తీసుకరావడం రైతులపట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి, రేపు రానున్న నెలరోజుల్లో మండలంలోని పలు గ్రామాలలో సీసీరోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సంవత్సర కాలంలోనే ఇన్ని నిధులతో అభివృద్ధి చేస్తున్న నాయకుడు కడియం శ్రీహరికి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలై ఉంటారన్నారు. కార్యక్రమంలో కొత్తకొండ గంగాధర్, కొమనమరాజుల నర్సింహులు, గొరిగెరాజు, దామెర ప్రభాకర్, ఒరుగంటి రాజు, దామెర నవీన్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

*నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త*



దివ్యాంగుల అభివృద్ధి వికాసానికి ప్రతి ఒక్కరు సహకరించాలని జడ్పిహెచ్‌ఎస్ గురిజాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.ఆర్పిత అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వారోత్సవాల్లో ఆమె మాట్లాడుతూ దివ్యాంగులైన చిన్నారి విద్యార్థిని విద్యార్థులను తోటి విద్యార్థులు ప్రేమగా చేసుకోవాలని, వారిని ఒక దివ్య స్వరూపమైన విద్యార్థులుగా భావించాలని అన్నారు. తల్లిదండ్రులు తోటి సమాజం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు దివ్యాంగులైన విద్యార్థులను అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎడ్యూకేషన్ టీచర్‌ను వారు అభినందించారు. ఉపాధ్యాయులు ఈ.చంద్రశేఖర్, ఎమ్‌ఏ సాదత్, ఎ.చంద్రకళ, ఎండి.రాయబోస్, బి.రవికుమార్, బి.రమేష్, సిహెచ్ సంతోష్, స్పెషల్ ఎడ్యూకేషన్ టీచర్ రాజేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై అవగాహన

*తరిగొప్పుల, డిసెంబరు4 ప్రభాతవార్త :*

ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలకేంద్రంతోపాటు బొంతగట్టునాగారం, బొత్తల పర్రె గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి టీం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, పినమల్ల సాంబయ్య, గడిపె బాలయ్య, బావండ్లపల్లి చిరంజీవి, ఎడవెల్లి విజయ తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట డివిజన్‌లో భూకంపం

### ఉలిక్కిపడ్డ ప్రజలు

*నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడిన భూకంప ప్రకంపణల దృష్ట్యా నర్సంపేట డివిజన్ ప్రజలు బుదవారం 7.30 నిమిషాల ప్రాంతంలో ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. భూమి రెండు నుంచి మూడు సెకన్నుల కుదుపడంతో ఏదో జరుగుతుందనే భయంతో ప్రజలు ఇండ్లలో నుంచి బయటకి పరుగులెత్తారు. ఒకరికొకరు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ మాఇంట్లో వంట సామాగ్రి పడ్డాయని, ఇంటిముందు రేకుల చప్పుడు వినపడిందని, మరికొందరు కుర్చీల్లో కూర్చొని ఉలిక్కిపడ్డానని చెప్పుకుంటూ ఇది భూకంపమేనని నిర్ధారించుకున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలంతా నివ్వర పోయారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో దీని ప్రభావం ప్రత్యక్షంగా కనిపించింది. 1971, 72 ప్రాంతంలో ఇలానే వచ్చిందని, 2003, 04 ప్రాంతంలో స్వల్పంగా భూమి కంపించిందని ఇది మూడో సారి చూస్తున్నామని 50 సంవత్సరాలు పైబడిన వారు తెలిపారు. కొన్ని గ్రామాల్లో గోడలకు పగుళ్లు రాగా రేకులు సైతం పగిలిపోయాయి. ద్వారకపేటలో ఓ ఇంటి గోడకు పగుల్లు ఏర్పడ్డాయి.

## సీఎం కప్ క్రీడాపోటీలను విజయవంతం చేయాలి

*బచ్చన్నపేట, డిసెంబరు4 ప్రభాతవార్త :*



సీఎం కప్ క్రీడాపోటీలను విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి, వ్యవసాయ శాఖ జిల్లా అధకారి రామారావునాయక్ సూచించారు. మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ క్రీడాపోటీలపై మండలస్థాయి అధికారుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈనెల 7,8తేదీల్లో గ్రామస్థాయిలో, 9నుంచి 11వరకు మండలస్థాయిలో ఈపోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి పోటీల్లోచైర్మన్‌గా ప్రధానోపాధ్యాయులు, కన్వీనర్‌గా పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో చైర్మన్‌గా ప్రత్యేకాధికారి, కన్వీనర్‌గా ఎంపీడీవో వ్యవహరిస్తారని అన్నారు. మహిళలకు, పురుషులకు వేర్వేరు జట్లను ఏర్పాటు చేయాన్నారు. కార్యక్రమంలో ఎంఈవో లు మల్లికార్జున్, వెంకట్‌రెడ్డి, ఎంపీవో కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శులు ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

## యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా యాకన్న

*దేవరుప్పుల, డిసెంబరు4 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ యువజన విభాగం ఎన్నికలు ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ యూత్ అధ్యక్షునిగా పులిగిల్ల వెంకన్న గెలుపొందారు. ఈసందర్భంగా బుధవారం మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు ఓటువేసి గెలిపించిన యువజన కార్యకర్తలకు సహకరించిన కాంగ్రెస్‌పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకవెళ్లుటకు యువజన విభాగం పటిష్టతకోసం తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ఈసందర్భంగా వెంకన్నకు పలువురు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి పర్సనల్ మేనేజర్‌గా ఉదయ్‌కుమార్

*రఘునాథపల్లి, డిసెంబరు4 ప్రభాతవార్త :*



సింగరేణి పర్సనల్ మేనేజర్‌గా మండలకేంద్రానికి చెందిన కొయ్యడ ఉదయ్‌కుమార్ సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్ తీసుకున్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన ఉదయ్‌కుమార్‌కు కరీంనగర్ జిల్లా పెద్దపల్లి కోల్‌ఇండియా కంపెనీ కార్యక్రమాల్లో అపాయింట్మెంట్ ఆర్డర్ అందుకోవడంపట్ల ఉదయ్‌కుమార్ సంతోషం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారి తల్లిదండ్రులు ప్రభాకర్–లక్ష్మీ, రఘునాథపల్లి ప్రజలు ఉదయ్‌కుమార్‌ను అభినందించారు.

## కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్‌షీట్ ఆవిష్కరణ

*పాలకుర్తి, డిసెంబరు4 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో కాంగ్రెస్ సకుటుంబ సపరివార నిరంకుశ కులతత్వ పాలనలో నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోపై బీజేపీ విడుదల చేసిన చార్జ్‌షీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన ప్రతీ అంశం వ్యక్తిగత లాభాపేక్ష తప్పితే అభివృద్ధిపట్ల నిబద్ధత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్‌కార్డుల పెన్షన్‌ల మంజూరు ప్రతీ గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణం తాగునీరుసదుపాయం కల్పనవంటి భూటకపు హామీలతో ప్రభుత్వ ఆస్పత్రి అయిన పాలకుర్తి, తొర్రూరు కేంద్రాలలో పడకల పెంపుదల వంటి అంశాల్లో మోసం, నియోజకవర్గంలో సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు, సబ్‌ట్రెజరీ కార్యాలయం, నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతీ గ్రామపంచాయతీ ఏటా 25లక్షల కేటాయింపు, మినీ టెక్స్‌టైల్ పార్కు వంటి అంశాలతో అధికారంలోకి వచ్చి నేటివరకు ఎలాంటి పనులకు ప్రతిపాదనలు పంపకపోవడం శోచనీయం అన్నారు. చార్జిషీట్ 1 తరువాత స్థానిక సమస్యలపై ఇదే ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో దొంగరి మహేందర్, శ్రీమాన్, సుంకరనేని కోటేశ్వర్, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ స్థలంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలి

### - అఖిలపక్షం నాయకుల వినతి

*దేవరుప్పుల, డిసెంబరు4 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలోని బస్టాండ్ స్థలంలో సులబ్‌కాంప్లెక్స్ నిర్మించాలని అఖిలపక్షం నాయకులు తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని ఎమ్మార్వో మహిపాల్‌రెడినడ, ఎంపీడీవో లక్ష్మీనారాయణ లకు అఖిలపక్షం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో బస్టాండ్ స్థలంలో సులబ్‌కాంప్లెక్స్ నిర్మించాలని పోరాటం చేయడం జరిగిందని, తద్వారా అధికారులు సులబ్‌కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని కానీ ఇప్పటివరకు సులభ్‌కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని, త్వరితగతిన నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తిచేసి మండలకేంద్రానికి వచ్చే ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని ఎమ్మార్వో మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీనారాయణలను వినతిపత్రం ద్వారా తెలిపారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు భారాసా మండల ప్రధానకార్యదర్శి చింత రవి, సీపీఐ ఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, బీజేపీ మండల అధ్యక్షులు కాసాని సత్తయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పడమటింటి నరసింహా, సీపీఐ ఎం జనగామ జిల్లాకార్యవర్గ సభ్యులుసింగారపు రమేష్, దేవరుప్పుల పాక్స్ డైరెక్టర్ పెద్దికృష్ణమూర్తి, బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, పలురాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్‌ఐగా శ్రీదేవి బాధ్యతలు స్వీకరణ

*తరిగొప్పుల, డిసెంబరు4 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండల నూతన ఎస్‌ఐగా జి.శ్రీదేవి బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎస్‌ఐగా పనిచేసిన శ్వేత సీసీఆర్‌బీకి అటాచ్ అయ్యారు. ఈసందర్భంగా నూతన ఎస్‌ఐ శ్రీదేవి మాట్లాడుతూ శాంతిభద్రతల రక్షణ విషయంలో మండల ప్రజలు సహకరించాలని అందుకు అనుగుణంగా అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.




## మండలంలో మెగా స్థాయి షటిల్ టోర్నమెంట్

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని సువిద్య విద్య సంస్థల ఆధ్వర్యంలో అతి త్వరలో కాటారం మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా సువిద్య విద్యా సంస్థల ఛైర్మన్ కొట్టె శ్రీశైలం మాట్లాడుతూ..క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం, స్నేహపూర్వకమైన పరిచయాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి రూ.10,000/-, ద్వితీయ బహుమతి రూ.5,00/- అదేవిధంగా మెమెంటో(షీల్డ్స్) ప్రధానం చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కాటారం షటిల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## భూకంప ఆందోళనకు గురైన ప్రజలు

### స్వల్పంగా కుంగిన కుమార్ యాదవ్ బాత్‌రూం

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



కాటారం సబ్ డివిజన్‌లో కంపించిన భూకంపంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. బుధవారం ఉదయం సంభవించిన భూకంపం వల్ల కాటారం మండలకేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన ఆత్మకూరి కుమార్ యాదవ్ ఇంటి ఆవరణలో గల బాత్రూం స్వల్పంగా కుంగిపోయింది. అందుకు సంబంధించిన యాజమాని కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చినటువంటి భూకంపం వల్ల పిల్లలు ఆందోళనకు గురై బయటకు రావడం జరిగిందన్నారు. చూసేసరికి ఇంటి ఆవరణలో బాత్రూం కుంగిపోయిందని తెలిపారు. కుంగిపోయినటువంటి బాత్రూమ్ భవిష్యత్తులో కూలిపోయే ప్రమాదం ఉందని, రూ.30వేల నష్టం వచ్చే అవకాశం ఉందని కుమార్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా కాటారం సబ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనల నేపథ్యంలో స్వల్పంగా గోడలు, ఇతరత్రా వస్తువులు దెబ్బతిన్నట్లు పలువురు తెలిపారు.

## పాఠశాలల్లో నేషనల్ అచీవ్మెంట్ సర్వే

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

కాటారం మండలంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో నేషనల్ అచీవ్మెంట్ సర్వే ఎన్ఏఎస్ ఎగ్జామినేషన్ బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లల యొక్క సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఎగ్జామ్ నిర్వహించారు. ఇందులో ఎన్యూమరేటర్స్ మరియు అబ్జర్వర్ పాల్గొన్నారు. ఎగ్జామ్ జరిగిన పాఠశాలను మండల విద్యాధికారి శ్రీదేవి తనిఖీ చేశారు. మండల విద్యాధికారితో పాటు ఎంఐఎస్ కోఆర్డినేటర్ గద్దల సుదర్శన్ ఉన్నారు.



## వివేక్ కుటుంబంపై విషం చిమ్మడం మానుకోవాలి

### -ఉత్తర తెలంగాణ మాలమహానాడు అధ్యక్షుడు పీక కిరణ్

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



ఈనెల 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో లక్షలాది మంది మాలలతో జరిగిన మాలల సింహగర్జన సభ విజయవంతం కావడాన్ని తట్టుకోలేక మంద కృష్ణ విషం చిమ్మడాన్ని ఖండిస్తూ, ఉత్తర తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో కాటారంలో మాట్లాడారు. మంద కృష్ణ ఉపయోగించే భాష మాలలను రెచ్చగొట్టే విధంగా ఉందన్నారు. మాల రాజకీయ నాయకులపై, గడ్డం వివేక్ వెంకట స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని పీక కిరణ్ అన్నారు.

## యువజన సంఘం అధ్యక్షులుగా కోయిల క్రాంతి

ప్రభాతవార్త,రేగొండ :



రేగొండ మండలం కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులుగా కోయిల క్రాంతి ఎన్నికయ్యారు. గత నెలలో ఆన్లైన్లో యువజన సంఘం ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో మండలం నుండి ఐదుగురు పోటీ చేయగా నారాయణపురం గ్రామానికి చెందిన కోయిల క్రాంతికి 741 ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి వీరు నాయక్ పై 217 ఓట్ల మెజార్టీతో క్రాంతి ఘనవిజయం సాధించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన క్రాంతికి మండలంలోని పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోయిల క్రాంతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసిన యువజన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యువజన సంఘం అధ్యక్షులుగా పోటీ చేసేందుకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, జిల్లా, మండల నాయకులకు నూతనంగా ఎన్నికైన యువజన సంఘం మండల అధ్యక్షులు క్రాంతి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:



బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలకు నిరసనగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి మరియు అయ్యప్ప స్వాములు జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ నుండి అంబేద్కర్ కూడలి వరకు నిరసన ర్యాలీ చేసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న మరణకాండను ఆపివేయాలని దానికి ప్రపంచ దేశాలు అంతా ఏకం కావాలని కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్లో హిందువులను కాపాడడానికి తగిన చర్యలను తీసుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ నాయకులు, ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు, అయ్యప్ప స్వాములు మరియు భూపాలపల్లి మండల ఆర్యవైశ్య నాయకులు పడకంటి పురుషోత్తం, పాలవరపు శ్రీనివాస్, శ్రీరామ్ రమేష్, రేగురి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులుగా రాజేష్

నెల్లికుదురు,డిసెంబర్ 4, ప్రభాతవార్త



ఇండియన్ యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన మద్ది రాజేష్‌ను ఏకగ్రీవంగా బుధవారం నియామకమైనట్లు విశ్వసనీయ సమాచారం.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఇండియన్ యూత్ కాంగ్రేస్‌మండల అధ్యక్షునిగా అదిష్టానం నియామకం చేయడం పట్ల సంతృప్తం వ్యక్తం చేస్తూ,రాబోవు స్దానిక సంస్దల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మండలంలోని యువతను ఏకం చేసి,పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా కృషిచేస్తామన్నారు.తనకు ఈ అవకాశం కల్పించడానికి సహకరించిన ఎమ్మెల్యే డా.మురళినాయక్‌తో పాటు జిల్లా,మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా బట్టు కర్ణాకర్

### మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే సత్తన్నకు రుణపడి ఉంటా

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :



జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బట్టు కర్ణాకర్ నియమితులయ్యాడు. ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఆన్లైన్ ఓటింగ్ ద్వారా ఎన్నికల నిర్వహించాయి. ఈ ఎన్నికలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 14636 ఓట్లు యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. బుధవారం యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు వెలవడంతో జయశంకర్ జిల్లా నుండి 5666 ఓట్లు బట్టు కరుణాకర్ కు పోలింగ్ అయ్యాయి. దీంతో 1200 మెజార్టీతో జిల్లా అధ్యక్ష స్థానానికి బట్టు కరుణాకర్ నియమితులయ్యాడు. బట్టు కరుణాకర్ గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా 2012 నుండి ఎన్ఎస్ఈ జిల్లా సెక్రటరీగా మరియు 2014 నుండి ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడిగా ఇప్పటివరకు కొనసాగుతూ ఉన్నాడు. అతను కాంగ్రెస్ పార్టీకి మరియు అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ లో 15 సంవత్సరాల కష్టానికి కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యకర్తలు బట్టు కరుణాకర్ ని గెలిపించుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు మరియు భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి ముఖ్యమంత్రి క్రీడాకప్ 5కె రన్ విజయవంతం చేయండి

మహబూబాబాద్, డిసెంబర్4 ప్రభాతవార్త:



ప్రజాపాలన విజయోత్సవాలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలో గురువారం ఉదయం నిర్వహించతలపెట్టిన ముఖ్యమంత్రి క్రీఢాకప్ 5కె రన్ విజయవంతం చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి ప్రజాపాలన కోఆర్డినేటర్ బండి సుధాకర్ కోరారు. ముఖ్యమంత్రి క్రీఢాకప్ 5కె రన్ ఉదయం 6గంటలకు కోర్టు సెంటర్‌లో ప్రారంభమై నరసంపేట బైపాస్ వరకు కొనసాగుతుందన్నారు. ఈరన్‌కె కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళినాయక్, జిల్లాఅధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరుకానున్నారని పెర్కోన్నారు. వాకింగ్, జాగింగ్, వ్యాయామం మనిషిని మానసికంగా, శారీరకంగా దృఢండా ఆరోగ్యంగా ఉంచుతుందని, ఆరోగ్య తెలంగాణను సిద్దం చేసేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి క్షేత్రస్థాయిలో, గ్రామీణస్థాయిలో క్రీఢలు, సంస్కృతిక, సంప్రదాయాలను వెలికితీయడం జరుగుతుందని, అందులో భాగంగానే క్రీఢలకు పెద్దపీట వేయనున్నారని, భ్యారత ముఖ్యమంత్రి చాంపీయన్‌షిప్ కప్ రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని పెర్కోన్నారు. ఈక్రీఢాకప్ 5కె రన్‌లో యువత, ప్రముఖులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అయోడిన్ ఉపయోగాల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

మహబూబాబాద్, డిసెంబర్4 ప్రభాతవార్త:



అయోడిన్ శరీరంలోని అవయవాల ఉపయోగాలకు సంబందించిన ప్రయోజనాల అవగాహన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించి అవగాహన కల్పించాలని ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ పి. ప్రభాకర్ కోరారు. జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుత బుధవారం జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, జిల్లా ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రాలు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఇనిస్టూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ డిల్లీ ఐటిసి వారి సహకారంతో జిల్లా వ్యాప్తంగా, గ్రామీణ ప్రాంతాలలోని అంగన్‌వాడిసెంటర్ల, పిహెచ్‌సి పరిధి, విద్యసంస్థలు, తదితర వాటిలలో శరీరంలోని హార్మోన్ల ఉత్పత్తికి, అవయవాల ఎదుగుదల, జీవక్రియలకు సంబందించి ప్రయోజనాలలో అయోడిన్ ఉపయోగాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఔట్‌రిచ్ వర్కర్స్ జలగం కవిత, సరస్వతి, సునిత, క్రాంతి, మంగిలాల్, తదితరులున్నారు.

## పెరటి కోళ్లతో అదనపు ఆదాయం

పర్వతగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త

పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి గిరిజన ఉప ప్రణాళిక కింద పర్వతగిరి మండలంలోని కమ్మలకుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని 70 రైతులకు మరియు నెక్కొండ మండలంలోని గేటపల్లి తండాలోని 20 మంది రైతులకు పెరటిలో పెంచుకోవడానికి అనువైన ఆరు వారాల రాజశ్రీ కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శశాంక్ మరియు డాక్టర్ సాయికిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఎక్కువగా పిండి పదార్థాలు తీసుకోవడం మూలంగా వాళ్లలో ప్రోటీన్ లోపం ఎక్కువగా ఉంటుందన్నారు. అదేవిధంగా గర్భిణీలకు అవసరం ఐనటువంటి ప్రోటీన్ దొరకక పుట్టేటువంటి పిల్లలు తక్కువ బరువుతో ఉండడం ఎనీమియా కూడా ఉండడం జరుగుతుందన్నారు. అందుకని పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం వారు ఇంటి ఆవరణలో



పెంచుకోవడానికి వీలైనటువంటి రాజశ్రీ కోళ్లను రూపొందించడం జరిగిందన్నారు. ఇవి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి కుక్కలు, పిల్లులు జంతువుల నుంచి కాపాడుకోవడానికి అనుకూలంగా వీటిల్లో కాళ్ల పొడవుగా ఉంటాయన్నారు. వీటి ద్వారా వచ్చినటువంటి గుడ్లను వేరే కోళ్ల ద్వారా పొదిగించుకొని కూడా పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ రాజు, డాక్టర్ గణేష్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మిన షాదీ ముబారక్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే

రాయపర్తి ప్రభాతవార్త నవంబరు 4

నేడు తొర్రూరు పట్టణంలోని స్థానిక ఎంమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 05 మంది లబ్ధిదారులకు మంజూరైన 5,00,580 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి



మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు, నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయంత హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చెలిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారి వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు అమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, అధికారులు,, పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన టీ ఎన్ జీ ఓస్

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల ఫోరం బాధ్యులు వారి సమస్యలకు సంబంధించి హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిధి లోని సమస్యలపై సానుకూలంగా స్పందించడం జరిగింది. రాష్ట్ర స్థాయి సమస్యలను ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మరియు టీ ఎన్ జీ ఓస్ బాధ్యులు కలెక్టర్ గారికి పుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు



పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, సారంగపాణి, కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు అశోక్, కార్యదర్శి నరేష్, కోశాధికారి రాజు, కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు రఫీ, వెంకటేశం, శ్రీనివాస్, అర్చం శ్రీనివాస్, వేణు మాధవ్, ఐ నాదగిరి, వెంకన్న, కిషోర్, సతీష్, లావణ్య, జిల్లా టీ ఎన్ జీ ఓస్ నేతలు భరత్, ఎర్రాప్రగడ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ చార్జ్ షీట్



వర్ధన్నపేట, డిసెంబర్ 04, ప్రభాతవార్త:

వర్ధన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ నేతలు చార్జ్ షీట్ విడుదల చేశారు. ఇంచార్జి బన్న ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్, కొండేటి శ్రీధర్‌లు ఛార్జ్ షీట్ విడుదల చేశారు. అనంతరం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఇల్లంద గ్రామంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, అరూరి రమేష్‌లు మాట్లాడారు. రాష్ట్రంలో ఏడాది పాలన పూర్తి చేసుకున్న ప్రజా ప్రభుత్వం ఆరు అబద్దాలు 66 మోసాలతో ముడగట్టిందన్నారు. మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆశలతో ఓట్లు వేసిన ప్రజలను నట్టేట ముంచిందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలు గురుకులాలపై నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. సన్న బియ్యంతో పరిశుభ్రం అయిన అన్నం పెట్టలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పడిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల 2500 చొప్పున ఆర్థిక సాయం ఇస్తామని ఇంతవరకు దాన్ని జాడలేదన్నారు. పెన్షన్ల అడ్రస్ లేవు, చేయూత కింద వృద్ధులు, వితంతువులకు, బీడి వర్కర్లకు 4000 పెన్షన్ ఇంకా రాలేదు, దివ్యాంగుల పెన్షన్ నెలకు 6000 పెంచుతామన్న హామీ గాలికి పోయింది,. ఈ కార్యక్రమంలో బన్న ప్రభాకర్, వన్నాల వెంకటరమణ, రాయపురం కుమారస్వామి, జలగం రంజిత్, మల్లాది తిరుపతి రెడ్, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, గాడిపెల్లి రాజేశ్వర్, బుద్ద శ్రీనివాస్, ఎకాంతం, సత్యం, జడ సతీష్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, బాబురావు, మహేష్, ఐత రవికుమార్, వెల్లమకంటి గిరిప్రసాద్, మహేందర్, రవీందర్ రెడ్డి, సోమిరెడ్డి రెడ్డి, వెంకటస్వామి, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 3 నెలలుగా వేతనాల రాక ఇబ్బందులు.

శాయంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన నిర్వాహక కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం టిఫిన్ కూడా అందజేయాలని తెలిపారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మూడు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తమ గోడును వెళ్ల బోసుకున్నారు. ప్రభుత్వం నాణ్యతతో కూడిన ఆహారం అందించాలని చెప్పిందని, ధరలు పెరిగిన కారణంగా ఖర్చులు బాగా పెరిగి గతంలో రూ,, 5 ఉన్న కోడిగుడ్డు రూ,, 7అయిందని, కూరగాయల రేట్లు కూడా గతం కంటే ఎక్కువగా ఉండటంతో అప్పులు తెచ్చి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాల్సి వస్తున్నదని తమ కష్టాలను తెలిపారు . మధ్యాహ్న భోజనం ప్రారంభమైనప్పటి నుండి ప్రభుత్వం అందాల్సిన వంటగ్యాస్, గిన్నెలు అందించలేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని వేడుకున్నారు.






## భూకంప దాటికి బెంబలెత్తిన వేలేరు మండలజనం

వేలేరు డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఈరోజు అనుమకొండ జిల్లా వేలేరు మండల పరిధిలో షోడశపల్లి, గుండ్ల సాగర్ మరియు ఎర్రబెల్లి గ్రామాలలో ఉదయం7:20 నిమిషాలకు 10 సెకండ్ల పాటు భూమి కంపించింది ప్రకంపనాలు సమయంలో ప్రజలు అయోమయ స్థితిలో పాడినారు కొందరికి ఏం జరుగుతుందో తెలియ రాలేదు

## జిల్లా వైద్యాధికారికి సిఐటియు సన్మానం

డిసెంబర్ 4, ప్రభాతవార్త బాలసముద్రం



బాలసముద్రం :ఇటీవల నూతనంగా హనుమకొండ జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అప్పయ్య ను సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ శాలువ కప్పి పుష్పగుచ్ఛం తో సత్కరించడం జరిగింది. జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రజలకు అందుబాటులో డాక్టర్లు వైద్య సిబ్బంది సేవలు అందించే విధంగా కృషి చేయాలని, ప్రైవేటు ఆసుపత్రులలో దోపిడీని అరికట్టాలని, ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జె శ్వేత యాకూబి కే కల్పన కే సంధ్య పుతిలి ఏ సూర్యకళ పి సరిత సుకన్య సునీత పాల్గొన్నారు.

## కలక్టరేట్ ఎదుట ఆశా ల ధర్నాపెండింగ్ బకాయిలు ఇవ్వాలని డిమాండ్

ప్రభాతవార్త సుబేదారి




:తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిగింది ధర్నాకు ముందు ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం నుండి ర్యాలీగా కలెక్టరేట్ వరకు చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఆశా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ఫిక్స్ వేతనం ఇవ్వాలి సిఐటియు జిందాబాద్ పెండింగ్ బకాయిలను చెల్లించాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని బకాయి ఉన్న లెప్రసీ టీబి పల్స్ పోలియో ఎన్సీడీ సర్వే డబ్బులను వెంటనే ఇవ్వాలని సంవత్సరానికి నాలుగు జతల యూనిఫార్మ్స్ ఇవ్వాలని రమేష్ డిమాండ్ చేశారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని ఇస్తున్న పారితోషకాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని ప్రతి ఆదివారము మరియు పండుగలకు సెలవులు నిర్ణయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ లీవులు ఇవ్వాలని కోరారు ఆశాలకు పని భారం తగ్గించి పారితోషకంలో లేని పనులు చేయించరాదని రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... అనంతరం డిఆర్ఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జె శ్వేత యాకూబి కే కల్పన కే సంధ్య పుతిలి రజిత సిహెచ్ శ్రీవాణి శోభ కవిత రమ ఏ సూర్యకళ పి సరిత సుకన్య సునీత నవమణి లతోపాటు 300 మంది ఆశాలు పాల్గొన్నారు

# ఐకెపి కేంద్రాల్లో రైతుల నిలువు దోపిడి

**బస్తాకు 1 నుండి 2 కేజీల వరకు అధికంగా తూకం**

**ఇదేమని ప్రశ్నించేందుకు భయపడుతున్న రైతులు**

**అధికారులు, స్పెషలాఫీసర్ల తనిఖీలతో కొంత కట్టడి**

**అధిక మొత్తంలో తూకం వేస్తే సెంటర్లను రద్దు చేస్తాం అంటున్న సెంటర్ల పర్యవేక్షక అధికార గణం**



**ములుగు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొంత మంది సెంటర్ నిర్వాహకుల కారణంగా రైతులు నిలువుదోపిడికి గురవుతున్నారు. ఒక్కో బస్తాకు కిలోకు పైగానే అధికంగా తూకం వేస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ఏం జరుగుతుందోనని సెంటర్ నిర్వాహకులకు, ఇంచార్జీలకు రైతులు జంకుతున్నారు. నిబంధనల మేరకు ఒక్కో బస్తాకు 40 కిలోలు మాత్రమే తూకం వేయాల్సి ఉండగా, కొన్ని కేంద్రాల్లో 41 కిలోలకు పైగా తూకం వేస్తున్నారు. ఇటీవల అధికారులు వెంకటాపూర్ మండలంలోని కొన్ని సెంటర్లను తనిఖీ చేయగా, నిర్దేశించబడిన దానికంటే ఎక్కువగా తూకం వేసినట్లు వారి దృష్టికి వచ్చింది. ఆ అధికారులు తూకం వేసే సమయంలో పరిశీలించగా అనుమానం రావడంతో మళ్లీ తూకం వేయించారు. దీనితో తూకం ఎక్కువగా రావడంతో సదరు కేంద్రం నిర్వాహకులను ఆ అధికారి హెచ్చరించినట్లు తెలిసింది. ప్రధానంగా ఐకెపి కేంద్రాలలోనే ఈ పరిస్థితి ఉందని రైతులు తెలిపారు. నిబంధనల మేరకు 40 బస్తాలు తూకం వేయాల్సి ఉండగా, ఒక్కో బస్తా బరువు 300 గ్రాములు ఉంటుందని, సంచికి బదులు సంచి వేస్తే సరిపోతుంది కదా అని రైతులు పేర్కొంటున్నారు. గన్నీ బ్యాగు బరువు పేరుతో ఒక బస్తాకు కిలో కంటే ఎక్కువగానే తూకం వేస్తున్నారని వారు ఆవేదన చెందారు. ఓ వైపు ఎఫ్ఏక్యూ నిబంధనలకు మేరకు ధాన్యం లేదని మిల్లర్లు కోతలు విధిస్తుండగా, కొనుగోలు కేంద్రాలలో కూడా తూకం అధికంగా పెట్టడంతో రైతులు లబోదిబో మంటున్నారు. గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో మూలిగే నక్కపై తాటి పండు పడ్డా చందంలా రైతుల పరిస్థితి ఉంది. ఇంకా కొంత మంది పొలాలు కోతలు చేపట్టాల్సి ఉండగా కోసిన వడ్లను ఆరబోద్దామంటే వర్షాలు కురుస్తుండటంతో రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. ఇదే అదనుగా దళారులు రంగ ప్రవేశం అయి ధాన్యం తక్కుక ధరకు కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

## అమ్మోరు పేరు పెట్టుకుని గుట్కా దందా చేస్తున్న కిరాణం షాప్ యజమాని

**కిరాణం షాప్ ముసుగులో అక్రమ దందా**

**ప్రజారోగ్యాన్ని విచ్ఛిన్నం చేస్తున్న భాస్కరుడు**

**ములుగు జిల్లా కేంద్రంలో అధికారుల కళ్ళు కప్పి అక్రమ దందా**

**మా షాపులో అన్ని రకాల గుట్కాలు లభిస్తాయి**

**అధిక మొత్తంలో అవసరమనుకుంటే డోర్ డెలివరీ చేస్తామంటున్న వ్యాపారి**



**ములుగు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో ఓ కిరాణా షాపు యజమాని అధికారుల కళ్ళు కప్పి గుట్కా దందా నిర్వహిస్తున్నారు. షాపు పేరు అమ్మోరు తల్లిది పెట్టుకుని చేసే అక్రమ దందాలో ప్రజారోగ్యం పాడవుతుంది అయినా సదర్ వ్యాపారికి లాభాపేక్ష లక్ష్యంగా గుట్కా దందా నిర్వహిస్తున్నారు. తన వద్ద అన్ని రకాల గుట్కాలు లభిస్తాయని అధిక మొత్తంలో కొంటె ప్రోత్సా హకాలు ఇస్తానని కొనుగోలుదారులతో పేర్కొనడం విడ్డూరంగా ఉంది. ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేసే కిరాణా షాపు యజమానులకు డోర్ డెలివరీ సైతం చేసే ఘనుడు ఆ వ్యాపారి. వివరాలలోకి వెళితే.., ములుగు జిల్లా కేంద్రంలో మజీద్ రోడ్డు సందులో ఉన్న ఓ కిరాణా షాపు యజమాని ప్రపంచానికి వెలుగులు జమ్మే పేరు పెట్టుకొని తను నడిపే కిరాణా షాపుకు అమ్మోరు తల్లి పేరు పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నారు. జిల్లా కేంద్రంలో పోలీసులు ఎక్సైజ్ అధికారులు ఎన్నిసార్లు అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి గుట్కా, గంజాయి వంటి మాదకద్రవ్యాల వ్యాపారం చేయవద్దని అలాంటి వ్యాపారాలు చేస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపాల్సి ఉంటుందని హెచ్చరించినా కూడా సదరు వ్యాపారి తీరు మారడం లేదు. ములుగు జిల్లాలోని ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట్ తదితర మండలాల నుండి తన షాపుకు కిరాణా సరుకులు కొనుగోలు చేసేందుకు వచ్చే వ్యాపారులకు గుట్కాలను ప్యాకెట్ల కొద్దీ విక్రయిస్తున్నారు. ఈ గుట్కాలు ఆయా గ్రామాలలో కిరాణా షాపు లో అమ్ముతుండడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఎక్కడ చూసినా ఎవరి నోట్లో చూసినా గుట్కా నములుతూ కనిపించడం, ప్రాణాంతకం అని తెలిసిన అందుబాటులో దొరకడంతో ప్రతి ఒక్కరు గుట్కా కు బానిసలు అవుతున్నారు. గుట్కా బారిన పడి జీర్ణ శక్తి సమస్యలు, పేగు క్యాన్సరు, గొంతు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్న సదరు వ్యాపారికి ఏమాత్రం దయ, జాలి లేకుండా ఎవరి ప్రాణాలకు ఏం జరిగితే తనకేంటని లాభం లక్ష్యంగా లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నాడు. ఇప్పటికైనా ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న సదరు కిరాణా షాపు పై పోలీసులు ఎక్సైజ్ పోలీసులు దాడులు చేసి తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## గిరిజన ఇసుక సొసైటీ లకు 220 రూపాయల నుండి, 450 రూపాయలు పెంచాలి

**ఈ ఎస్ జెడ్ సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఇసుక మైనింగ్ జరగాలి**

**చందా లింగయ్య దొర.**



**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 04 (ప్రభాత వార్త).**గిరిజన ఇసుక సొసైటీ లకు క్యూబిక్ మీటర్ కు 220 రూపాయల నుండి 450 రూపాయలకు పెంచాలని ఇసుక సొసైటీ కమిటీ ల సమావేశంలో చందా లింగయ్య దొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఏటూరునాగారం గిరిజన భవన్ లో ఈసం రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించగా, ములుగు జిల్లా లోని మంగపేట, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, వాజెడు, వెంకటాపురం మండలాల సొసైటీ సభ్యులు 200 మంది హాజరు కాగా ముఖ్య అతిధిగా చందా లింగయ్య దొర హాజరై మాట్లాడుతూ, గిరిజన ఇసుక సొసైటీ లకు క్యూబిక్ మీటర్ కు 220 రూపాయల నుండి 450 రూపాయలు చెల్లించాలన్నారు. ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండలాల్లో ఈ ఎస్ జెడ్ పేరుతో ఇసుక మైనింగ్ జరగడం లేదని, సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా 5 మండలాల్లో ఇసుక మైనింగ్ జరగాలన్నారు. ఇసుక మైనింగ్ ద్వారా వచ్చే సీనరేజ్ చార్జీలను స్థానిక గ్రామ పంచాయతీ లకే కేటాయించాలి. పెసా చట్టంలో ని రూల్ 7 ప్రకారం 1964 సహకార చట్టం ప్రకారం గ్రామ పంచాయతీ లావారీగా ఒకే సొసైటీలో ఉండాలన్నారు. ఇసుక క్యారీ లలో స్థానిక ఆదివాసీ నిరుద్యోగ యువతీ, యువకులను ఉద్యోగులుగా నియ మించా లన్నారు. ప్రభుత్వం ద్వారా యంత్రాలు, ఆర్థిక సహాయం అందించి ఆర్థికంగా ప్రోత్స హించాలన్నారు. ఇసుకలో " 0"దందాను అరి కట్టా లన్నారు. ప్రతి క్వారీ వద్ద వే బ్రిడ్జి లను ఏర్పాటు చేసి యువతీ, యువకులకు జీవనోపాధి కల్పించాలన్నారు. మైనింగ్ జరిగిన చోట సొసైటీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలి. ఇసుక స్టాక్ యార్డ్ కౌలు లక్ష రూపాయలు ప్రభుత్వం చెల్లించాలి. ఏజెన్సీ లో మైనింగ్ చెక్ పోస్టు లను ఏర్పాటు చేయాలి. సొసైటీ మెంబర్లకు మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేసీయా కల్పించాలన్నారు. షెడ్యూల్ ఏరియా లో క్వారీల నిర్వహణ ఐటీడీఏ ల ద్వారా నే జరగాలని ఈ సమావేశం లో ఏకగ్రీవంగా తీర్మానించుకొన్నారని చందా లింగయ్య దొర పత్రికా విలేకర్లకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పొడెం రత్నం, గొప్ప వీరయ్య, యాసం రాజు, ఈసం యాదయ్య, ముద్దబోయిన రవి, వాసం రజిని, టింగా భుచయ్య, పూసం కార్తీక్, పూనెం రాములు, 86 సొసైటీ లనుండి 200 మంది హాజరైనారు. అనంతరం పిఒ ఐటిడిఎ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.




## జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**.జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

**ములుగు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**జిల్లాలో బుధవారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాల సమయంలో వచ్చిన భూకంప తాకిడితో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 2 సెకండ్ల పాటు భూమి కంపించడంతో తాను సైతం ఆందోళనలకు గురై ఇంటి నుండి బయటకు వచ్చానని, జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని అన్నారు. ప్రాణం నష్టం కానీ, ఆస్తి నష్టం గానీ జరిగిన విషయంలో వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించడం జరిగిందని వివరించారు. జిల్లాలో చిన్నచిన్న ఇండ్లున్న వారి వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు.

## మండలంలో స్వల్ప భూకంపం పసర ఎస్సై అచ్చు కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండలంలో బుధవారం ఉదయం ఏడు గంటల 27 నిమిషాలకు స్వల్ప భూప్రకంపం సంభ వించిందని పసర ఎస్సై అచ్చు కమలాకర్ అన్నారు . పసర పోలీసులు మండలంలో ఉన్న గ్రామాలలోకి వెళ్లి ప్రజలకు పసర ఎస్సై అచ్చు కమలాకర్ అవగాహన కల్పించి మాట్లాడుతూ, గ్రామాలలో భూప్రకంపనలు రావడంతో ప్రజలు రోడ్ల మీదికి పరుగులు తీశారని, భూకంపం అని రిక్టికార్ స్కేల్ పై 5.3 గా ఉందని సంబంధిత అధికారులు తెలిపారని అన్నారు. ఐదు సెకండ్ల పాటు భూమి కనిపించిందని, ఇంట్లో ఉన్న వారు భూకంప భయాలందోళనకు గురయ్యారని, ఆ పరిస్థితిలో ఏమి చేయాలో తెలియక అయోమయంగా ఉన్నారని, సామాన్లు బీరువాలు, బిల్డింగులు ఐదు సెకండ్ల పాటు మండల వ్యాప్తంగా భూకంపనాలు వచ్చాయని ఆయన అన్నారు. భూప్రకంపనలతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కానీ రెక్టర్ స్కేల్ పై ఆరుగా ఉంటే చాలా ప్రమాదకరం అని ఈ విషయంలో ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా పూర్వంపాత ఇండ్లలో ఉండకూడదని, అనుకోకుండా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా బుసాపూర్, దుంపల్లిగూడెం,బాలాజీ నగర్ పాపయ్యపల్లి, కర్లపల్లి లక్ష్మీపురం, రంగాపూర్ సోమల గడ్డ, టప్ప మంచ ప్రాజెక్టునగర్, మెట్లగూడెం, మండల వ్యాప్తంగా కొద్ది సెకన్ల పాటు స్వల్ప భూకంపం వచ్చిందని రాంపూర్, మెద్దులగూడెం, గ్రామాలలో స్వల్ప భూకంపం రావడంతో ఒక్కసారిగా స్థానికులు భయ బ్రాంతులకు గురై రోడ్లపైకి వచ్చారని రెండు సెకండ్ల పాటు భూమి స్వల్పంగా కంపించడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు,ఆస్తి నష్టం, ఎలాంటి ప్రమాదాలు మండలంలో జరగలేదని, స్వల్ప భూకంపాలు భూమి కదిలినట్టుగా అనిపిస్తే ప్రజలు వారి ఇళ్లల్లో నుంచి బయటికి రావాలని, అప్రమత్తంగా ఉండాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే పసర పోలీసులకు సమాచారం ఇవ్వాలని పసర ఎస్సై అచ్చు కమలాకర్ అన్నారు.

## రామప్పలో మహా రుద్ర యాగం



**ములుగు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ వేడుకలో భాగంగా ఈరోజు 4 వ తేదీ బుధవారం రోజు న శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప ) దేవస్థానం నందు శ్రీ యుత కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ హైదరాబాద్ ఆదేశాల మేరకు శ్రీ మహా రుద్ర యాగం మరియు అన్నదానం నిర్వహించడం జరిగినది.

# జలగలంచ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం





**ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన ఇసుక లారీ**
**అడవిలో 4 గంటలపాటు నిలిచిన వాహనాలు**
**భయాందోళనతో అవస్థలుపడిన ప్రయాణికులు**
**డ్రైవర్‌తోపాటు బస్సులోని పలువురి ప్రయాణికులకు తీవ్రగాయాలు**
**భయాందోళనకు గురి చేసిన జలగలంచ రోడ్డు ప్రమాదం**
**తాడ్వాయి నుండి మేడారం మీదుగా వాహనాలను మళ్లించిన పోలీసులు**

**తాడ్వాయి, డిసెంబర్ 04, ప్రభాతవార్త:** జలగలంచ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అడవిలో రోడ్డు ప్రమాదం జరగడంతో ప్రయాణికులు అడవిలో బిక్కుబిక్కుమంటూ భయాందోళన చెందారు. రెండు వైపుల నుండి ఇసుక లారీ, మరో వైపున ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసి బస్సు జలగలంంచ వద్దకు ఎదురెదురుగా వచ్చాయి. బస్సు సరైన మార్గం లో వెళ్తుండగా, ఇసుక లారీ వేగంగా వచ్చి బస్సును డ్రైవర్ వైపు సైడ్‌లో ఢీ కొట్టింది. రెండు వాహనాలు అతుక్కొని ఆగిపోయాయి. ఆర్టీసీ బస్సు ముందు భాగం నుజ్జునజ్జయింది.లారీ బస్సును బలంగా ఢీ కొట్టండంతో ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్‌కు పొట్ట భాగంలో బలమైన గాయాలు తగిలాయి. రెండు వాహనాలు ఢీ కొనడం తెలియడంతో అసలు ఏం జరిగిందో తెలియని పరిస్థితిలో ప్రయాణికులు ఉన్నారు. ఈ సంఘటన అడవిలో జరగడం ప్రయాణికులను భయాందోళనకు గురి చేసింది.

**ప్రాణాలతో బయటపడిన డ్రైవర్ :**

జలగలంచ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయినప్పటికీ పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. ఇసుక లారీ డ్రైవర్ వైపున ఢీ కొట్టడంతో అప్పటికే అప్రమత్తమైన డ్రైవర్ ప్రాణాలు పోతాయనే భయంతో సీటు నుండి బయటకు వచ్చాడు. తగిలిన గాయాలతో రక్తస్రావం అవుతుండంతో పలువురు ప్రయాణికలకు కూడా స్వల్పంగా గాయాలు తగలడం ఆ భయం నుండి తేరుకున్న వీరంతా ఒక్కసారిగా వణికిపోయారు. బస్సులో నుండి మిగతా ప్రయాణికులు కిందకు దిగారు. ఇరు వైపుల చూసిన ప్రయాణికులకు చీకటి కావడంతో అయోమయం నెలకొంది. జలగలంచ వద్ద జరిగిన ఈ రోడ్డు ప్రమాదంతో అడవి కావడం వల్ల అవస్థలు పడ్డారు.





**వాహనాలను తాడ్వాయి మీదుగా మేడారం మళ్లించిన పోలీసులు :**

హన్మకొండ వెళ్లే వాహనాలను తాడ్వాయి మీదుగా మేడారంకు మళ్లించారు. తాడ్వాయిలో మేడారం ఆర్జి గేట్ వద్ద పోలీసులు పహరా కాస్తూ ఏటూర్‌నాగారం నుండి హన్మకొండ వెళ్లే వాహనాలను మేడారం మీదుగా మళ్లించారు. తాడ్వాయి సమీపంలోని జలగలంచ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంతో వాహనాలు ఎటు వైపుగా వెళ్లకుండా ఆయిపోయింది. ఈ క్రమంలో తాడ్వాయి సివిల్ పోలీసులు, సీఆర్‌పిఎఫ్ పోలీసులు ఆర్చి గేట్ వద్ద భారీకేడ్లు ఏర్పాటు చేశారు. వాహనా లన్నింటినీ ేడారం వైపుగా మళ్లించారు. వాహనాల రద్దీ పెరగడంతో ప్రమాదాలు జరగకుండా వాహన దారులకు అవగాహన కల్పించారు.

**సంఘటన స్థలానికి చేరుకున్న తాడ్వాయి, పస్ర పోలీసులు :**

జగలంచ వద్ద ఆర్టీసీ బబస్సును ఇసుక లారీ ఢీ కొట్టిన సంఘటన తెలియడంతో తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బలగాలు సంఘటనా ప్రదేశానికి చేరుకున్నాయి. పస్ర సిఐ రవీంధర్ ఆధ్వర్యంలో పోలీసులు జలగలంచ వద్దకు వచ్చారు. ప్రమాదం జరిగిన పరిస్థితిని పరి శీలించారు. బసుస్సులోని ప్రయాణికులకు వేరే వాహనంలో తరలించారు. గాయపడిన డ్రైవర్‌ను సైతం వాహనంలో పంపారు. ఇసుక లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని ప్రమాదం జరిగిన కారణాలు అడిగి తెలుసుకున్నారు. అడవిలో రోడ్డు ప్రమాదం జరగడం పోలీసులను విస్మయానికి గురి చేసింది. పలు దఫాళుగా పగటి పూట జరిగేవని, రోడ్డు ప్రమాదం జరిగింది చీకటిలో కావడంతో పోలీసులు సేవలందించడానికి కష్టమైనప్పటికీ ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

# ఏటూర్‌నాగారంకు బస్సు డిపో మంజూరుకు ప్రభుత్వం ఉత్వర్వులు

**సీఎం రేవంత్, మంత్రులు పొన్నం, సీతక్కల చిత్ర పటాలకు పాలాభిషేకం**
**డిపోకు కృషి చేసిన మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు**

**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 04, ప్రభాతవార్త:** మూడు రాష్ట్రాలకు కేంద్రంగా ఉన్న ఏటూర్‌నాగారం మండలానికి ఎట్టకేలకు బస్సు డిపో మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు ఏటూర్‌నాగారం మండలానికి ఆర్టీసి డిపోను మంజూరు చేస్తూ ఉత్తర్వులు చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల ఆశోక్ సూచనల మేరకు సీఎం రేవంత్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి సీతక్కల చిత్ర పటాలకు పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్పబడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. అయూబ్‌ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్‌ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్‌లు హాజరై సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బస్సు డిపో మంజూరు పట్ల ఏటూర్‌నాగారం మండల ప్రాజనీకం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ డిపో మంజూరు విషయమై పలు దఫాలుగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి, దనసరి అనసూయ (సీతక్క) దృష్టికి పలు మార్లు తీసుకెళ్లడం జరిగిందని, ఆమె కృషి ఫలితంగానే ఏటూర్‌నాగారంకు



ఆర్టీసి డిపో మంజూరు అయిందని కొనియాడారు. ములుగు జిల్లాలోని ఏటూర్‌నాగారం మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయడం, ఇప్డుపు డిపో మంజూరు చే యడం సంతోషకరమంటూ హర్షం వ్యక్తం చేశారు. మా మండలాన్ని ప్రత్యేక అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్న మంత్రి సీతక్కకు ఎప్పఇకీ రుణపడి ఉంటామని అన్నారు. మండల ప్రజలకు డిపో మంజూరు చేయడం వల్ల ఇటీవల్ల మండలం ఆర్డికంగా అభివృద్ధి చెందుతుందని సంతోషం వ్యక్తం చేశారు.రవాణాశాఖ ద్వారా ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ప్రజలకు ఎంతో సౌకర్యంగా మారుతుందని అన్నారు. మండల ప్రజల తరుపున ఆమెకు పలువురు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల,గ్రామ నాయకులు, మహిళా నాయకులు, కార్యకరతలు ప్రజా ప్రతినిధులు మరియు పలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జేవీవీ ఆధ్వర్యంలో జ్వాలా ట్రస్ట్ కు సన్మానం

*మంగపేట డిసెంబర్04, ప్రభాతవార్త.*

జ్వాలా ట్రస్ట్ మంగపేట వారికి జాతీయ స్థాయిలో అవార్డు వచ్చిన సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వారికి సన్మానం జరిగింది. ఈ సందర్భంగా జే వీవీ రాష్ట్ర కార్యదర్శి కొండా చెంచయ్య మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ జేవీవీ సామాజిక న్యాయ విభాగం జిల్లా కన్వినర్ గా కూడ సేవలు అందించారాని అదేవిధంగా జ్వాలా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్ కూడ జేవీవీ ఆరోగ్య విభాగం జిల్లా కన్వినర్ గా కూడా సేవలు అందించారని తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. జేవీవీ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు కలకొట్ల నరేష్ రెడ్డి గారు మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ కూ అవార్డ్స్ దక్కడం తో బాధ్యత మరింత పెరిగింది అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో గడ్డి శ్రీనివాస్ జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి , హెడ్ మాస్టర్ జిల్లా పరిషత్ కమలాపురం గారు యుటీఎఫ్ రాష్ట్ర నాయకులు గొప్ప సమ్మరావ్ జేవీవీ జిల్లా గౌరవ అధ్యక్షులు నరేష్ రెడ్డి ఉపాధ్యాయులు జ్వాలా ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ కు ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్ కు సలహా దారులు నరేష్ రెడ్డి రవి,బాబా,రాజేష్, మహేష్ గార్లకు సన్మానం చేశారు.




# అమ్మవార్ల దీవెనెలతో ప్రజలు క్షేమం

**జిల్లా అంతాటా అధికారుల అప్రమత్తం చేశారు**
**ప్రజలు ఎలాంటి భయాందోళన చెందొద్దు**
**భూ కంపణాలు రావడం సర్వ సాధారణం**
**చెట్లు కూలడం భూ ప్రకంపణం కాదు అంతా అపోహలు**
**పూజారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం**
**అమ్మవారిని దర్శించుకొన మొక్కులు చెల్లించుకున్న కలెక్టర్**



**తాడ్వాయి, డిసెంబర్ 04, ప్రభాతవార్త:** మేడారం సమ్మక్క, సారలమ్మ దీవెనలతోనే ప్రజలు క్షేమంగా ఉన్నారని, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మండలంలోని మేధారాన్ని బుధవారం సందర్శించారు.ఈ సందదర్భంగా ఐటిడిఎ గెస్ట్‌హౌస్‌లో పూజారులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. మినీ జాతరకు కావాల్సిన ఏర్పాట్లుపై అడిగి తెలుసు కున్నారు. మినీ జాతర సమీపిస్తున్నందున అటు ఐటిడిఎ నుండి ఇటు ములుగు నుండి కానీ ప్రభుత్వం నుండి పూజారులకు కావాల్సిన సమస్య లను జాబితా రూపంలో నివేధికను సమర్పించాలని తెలిపారు. అదే విధంగా మేడారం ఏరియాలో శాశ్వత పనులు కొన్ని జరుగుతున్నందున అధికారులు చాలా బిజీగా ఉంటారని, పూజారులు ఏమేమి కావాలో అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. అనంతరం డోలు వాయిధ్యాలతో గద్దెలను దర్శించు కొని సమ్మక్క, సారలమ్మ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. గద్దెల ఆవరణలో కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం వచ్చిన భూ ప్రకంపణం వల్ల ప్రజలు భయపకుండా పోలీసులను రంగంలోకి దింపి అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు పెట్టుకోకూడదని సూచించారు. భూ ప్రకంపణాలు రావడం మారుతున్న సమాజంలో కాలుష్యం పెరిగి ందని, అప్పుడప్పుడు భూ ప్రకంపణాలు వస్తుంటాయని అన్నారు. ఇటీవల మేడారం సమీపంలో చెట్లు విరిగి పడటం, భూ కంపం వల్లే అని చాలా వదంతులు వచ్చాయన్నారు. అదంతా అవాస్తమమని, ప్రజలు అలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సమక్క, సారలమ్మ పూజా రులు, ఎండోమెంట్ ఈవో రాజేందర్, సిబ్బంది క్రాంతి, రాజేశ్వరరావు, రఘుపతి, మధు, తదితరులు పాల్గొన్నారు.

## బండ్లపాడులో అక్రమ కలపను పట్టుకున్న ఫారెస్ట్ రేంజర్

**ఐదు ఎడ్లబండ్లను అదుపులోకి తీసుకొని రేంజికి తరలింపు**
**అక్రమ కలప విలువ రూపాయలు 1 లక్ష 20 వేలు**



**ములుగు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బండ్లపాడు సమీపంలో ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శంకర్ అక్రమంగా కలుపు తారు ఇస్తున్న ఐదు ఎడ్ల బండ్లను పటు ్టకున్నారు. పక్క సమాచారం తో ఆయన తన సిబ్బందితో ఇక్కడికి చేరుకుని వలపన్ని ఐదు బండ్లను అదుపులోకి తీసుకొని ములుగు రేంజ్ కార్యాలయానికి తరలించారు ఐదు బండ్లలో పెద్దపెద్ద బిలుగు దొంగలు ఉన్నాయి వాటి విలువ సుమారు లక్ష ఇరవై వేలు ఉంటుందని అధికారులు వెల్లడించారు. అక్రమంగా తరుణ్ తరలిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్ఓ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టపరమైన చర్యలు అడవులను అక్రమంగా నరికితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# గాయపడ్డ ప్రైవేటు ఉపాధ్యాయుడు మృతి

**-సిద్దార్థ గురుకులంలో అలుముకున్న విషాదచాయలు**

**-సంతాపంగా ప్రైవేటు పాఠశాలల బంద్**

*చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు మృతిచెందగా సిద్దార్థ గురుకులంలో విషాదచాయలు చోటుచేసుకున్నాయి. సిద్దార్థ గురుకులంకు చెందిన జక్కుల జగదీశ్వర్(53) మరో ఉపాధ్యాయుడు కొండపర్తి కృష్ణమోహన్‌లు వరంగల్‌లోని డీఈవో కార్యాలయానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కొమ్మాల గ్రామ సమీపంలో కారు డీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో జగదీశ్వర్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతిచెందాడు. అలాగే కాలు పలు చోట్ల విరిగిన మరో ఉపాధ్యాయుడు కృష్ణమోహన్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు హుటాహుటిన హైదరాబాద్‌కు తరళించారు.

**-సిద్దార్థలో అలుముకున్న విషాదచాయలు....**

కాగా ఉపాధ్యాయుడు జగదీశ్వర్ అకాల మరణంతో స్థానిక సిద్దార్థ గురుకులంతో పాటు గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన జగదీశ్వర్ స్థానిక సిద్దార్థ గురుకులంలో సుమారు 22 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య ఇద్దరు కుమారులు ఉండగా నర్సంపేటలో స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు. ద్విచక్ర వాహనం లేక నిత్యం పాఠశాలకు వస్తూ అందరితో ఆప్యాయతగా ఉంటూ విద్యాబుద్దులు నేర్పే తమ ఉపాధ్యాయుడు ఇలా రోడ్డు ప్రమాదంలో చనిపోవడాన్ని విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు జీర్ణించుకోలేకపోయారు. ఈ సంఘటన స్థానికంగా విషాదాన్ని కలిగించింది. అంతేగాక మరో ఉపాధ్యాయుడు సైతం తీవ్రంగా గాయపడటంతో త్వరగా కోల్పోవాలంటూ వారు భగవంతున్ని వేడుకుంటున్నారు.

**-సంతాపంగా ప్రైవేటు పాఠశాలల బంద్....**

కాగా ఉపాధ్యాయుడు జగదీశ్వర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో సంతాపంగా బుదవారం స్థానిక సిద్దార్థ గురుకులంతో పాటు జాగృతి విద్యానికేతన్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. కరస్పాండెంట్లు కందిగోపాల్‌రెడ్డి, ఈగ సత్యనారాయణ ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి, తోటి ఉపాధ్యాయులు సైతం విచారం వ్యక్తం చేసి ఆయన ఆత్మ శాంతి చేకూరాలని సంతాపం పాటించారు. అలాగే ఉపాధ్యాయుడి అంత్యక్రియలకు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు తరళివెళ్లారు. అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# 36 సంవత్సరాలకు పూర్వ విద్యార్థుల కలయిక

*చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 36 సంవత్సరాలకు పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక జరిగిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది. నాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1987- 88 సంవత్సరంలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక వేదికపై కలుసుకునేందుకు సిద్దమయ్యారు. ఈ వారంతా పాఠశాలలో అపూర్వ కళయికతో ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకొని అనుభవాలను పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే నాటి గురువులైన లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, లింగయ్య, జగదీశ్వర్, రుషి, రవి, వీరయ్య, భద్రయ్యలను స్వాగతించించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడు దశాబ్ధాలకు పైగా ఒకే చోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఉన్నఊరు కన్నతల్లి మాదిరిగా చదువులు చెప్పిన పాఠశాలను ఎప్పుడు మరిచిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు నాగిశెట్టి ప్రసాద్, అందె యాదగిరి, భూపతి వీరన్న, అడ్డగట్ల రమేష్, శివకుమార్, సోమేశ్వర్, ఊడ్గుల రాజమౌళి, శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, చీకటి శ్రీనివాస్, ఎండి షరీఫ్, పసునూరి శ్రీనివాస్, రమేష్, మురళి, సాంబయ్య, సంపత్‌కుమార్ రాజమణి, సుమతి, జ్యోతి, రజియా, సరోజన, రమ, సుజాత పాల్గొన్నారు.



## బాల్యవివాహాలను నిర్మూలించాలి

*దుగ్గొండి, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి పాటుపడాలని సిహెచ్‌వో సలోమి అన్నారు. మండల కేంద్రం అంగన్‌వాడి కేంద్రంలో బుదవారం సఖిసెంటర్ సేవలపై రక్షణ చట్టాలపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. సఖి సెంటర్ వర్కర్లు, తిరుమల, స్వప్నలు మాట్లాడుతూ బాలికల హక్కులపై అవగాహన కల్పించారు. సఖిసెంటర్ ఉచితంగా 24గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. గృహ హింస చట్టం బాలికల రక్షణ చట్టంపై వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ శ్రీదేవి, సిసి బాబు, వీవోఏ శోభారాణి, ఏఎన్‌ఎం సరస్వతి, జయ, రాణి తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కు బహుమతులపంట

**సైన్స్ ఫెయిర్ కిక్ బాక్సింగ్ కరటేలో ప్రధమబహుమతులు**

**హర్షం వ్యక్తం చేసిన పేరెంట్స్ కమిటీ మరియు ప్రిన్స్ పాల్.**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల కళాశాలలో చదువుచున్న ఆరెపల్లి సుధా తండ్రి శ్రావాణ్ బైపీసీలో రెండవసంవత్సరంచదువుతుండగా హన్మకొండలోని జవహర్లల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన జోడో జూనియర్ కికు బాక్సింగ్లో మొదటి రౌండ్ లో విజయం సాధించి గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసాలు పొందినట్లు వారన్నారు వారితోపాటు జన్ను శ్రావ్యమిత తండ్రి సాంబయ్య ఖమ్మంలో జరిగే స్టేట్ జూనియర్ కరాటే టోర్నమెంట్లో మెడల్ సాధించి మధ్యప్రదేశ్ ఢిల్లీలో జరిగే నేషనల్ ఇంటర్నేషనల్ వెళ్లి విజయం సాధిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు.. సైన్స్ పేర్ లో మొదటి ప్లేస్ సాధించిన. డి



తేజశ్వి. జిల్లా లెవెల్ సైన్స్ స్పెయిర్ వివిధ పాఠశాలల్లో సైన్స్ ఫెయిర్ లో కాంపిటీషన్ 10వతరగతి విద్యార్థులకు జిల్లా లెవెల్ లో ఏర్పాటు చెయ్యగా డి తేజశ్వి కి మొదటి ప్లేస్ రావడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ డా : ప్రేమలత తో పాటు అధ్యాపకులు వెల్ఫేర్ పాఠశాల పేరెంట్స్ కమిటి హర్షంవ్యక్తంచేశారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోపాటు ఆటపాటలలో నైపుణ్యం గల విద్యార్థులను వెలికి తీసి ప్రోత్సహించినట్లయితే రానున్న రోజుల్లో మంచి నైపుణ్యత కలవారు ఔతారని ఈ సందర్భంగా వారు అన్నారు తల్లిదండ్రులు ధైర్యంగా ఉండి ప్రోత్సహించి నట్లయితే మట్టిలో మాణిక్యాలు అవుతారని ఈ సందర్భంగా వారు అన్నారు.



## అభివృద్ధి పనుల్లో పురోగతి అవసరం

**నగర మేయర్ గుండు సుధారాణి**

**ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష**

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

గ్రేటర్ వరంగల్ నగరంలో వివిధ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనులలో పురోగతి అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధాన



కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని అభివృద్ధి పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా వివిధ డివిజన్ లలో వివిధ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఏ ఈల వారిగా సమీక్షించిన మేయర్ పనులు కొనసాగే క్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్య టించి పనుల నాణ్యతను పరీక్షించి నిర్దేశిత నిర్మాణ ప్రమాణాలను పాటించేలా చూడాలని నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసేలా గుత్తేదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈలు శ్రీనివాస్ మహేందర్ సంతోష్ బాబు, డిఈలు కార్తీక్ రెడ్డి రవికిరణ్ కృష్ణమోహన్, శివానంద్ తో పాటు ఏఈలు డిబిలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో స్వల్ప భూప్రకంపనలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా వ్యాప్తంగా పలు మండలాలు, గ్రామాల్లో పలుచోట్ల స్వల్పంగా భూమి కంపించింది. బుధవారం ఉదయం 7.27 సమయంలో రెండు మూడు సెకండ్ల పాటు భూ ప్రకంపనలు రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇండ్లలోని సామాగ్రి కదలడంతో ఏం జరుగుతుందో తెలియక పరేషాన్ అయ్యారు. పలుచోట్ల స్వల్ప ప్రకంపనలతో కొందరు బయటకు వచ్చారు. ఇండ్లలోని సామాను చిందరవందరగా పడిపోయాయి. కాగా, భూమి ప్రకంపనలతో ప్రజలు ఒకింత ఆందోళనకు గురికావడంతోపాటు పెద్ద చర్చనీయాంశంగా మారింది.



# అసమర్ధ పాలనతో కుంటుపడిన వరంగల్ అభివృద్ధి

### ఏడాది పాలనలో అభివృద్ధి గురించి ప్రశ్నినిస్తున్న ప్రజలు

### వరంగల్ తూర్పులో బిజెపి బైక్ ర్యాలీ

### బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన కొండా సురేఖ జిల్లాలో ఉన్నారా..? అని ప్రజలు ప్రశ్నించే పరిస్థితి నెలకొందని నమ్మి ఓటేసి గెలిపించుకున్న స్థానిక ప్రజల సమస్యలను, నమ్ముకున్న నాయకులను కార్యకర్తలను గాలికి వదిలేశారని ఆరోపిస్తూ వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ బుధవారం జరిగిన సభలో మండిపడ్డారు. కాంగ్రెస్ గ్యారంటీల గారడీని, 6 అబద్దాలు 66 మోసాలను ఎండగడుతూ, కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలలు ప్రజలకు తెలిసేలా బుధవారం రంగశాయిపేట మహంకాళి ఆలయం నుండి పోచమ్మమైదాన్ జంక్షన్ వరకు బైక్ ర్యాలీని వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా యాత్ర ప్రముఖ్ రత్నం సతీష్ షా, తూర్పు నియోజకవర్గం యాత్ర ప్రముఖ్ తాబేటి వెంకట్ గౌడ్, డాక్టర్ వన్నాల వెంకటరమణ తో పాటు జిల్లా, డివిజన్ నాయకులతో కలిసి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. అనంతరం పోచమ్మ మైదాన్ బహిరంగ సభలో వారు మాట్లాడుతూ..నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా స్థానిక మంత్రి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ దృష్టిలో పిల్లలకు పురుగులన్నం పెట్టడం విజయం. వారి చావులు ఉత్సవం. యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం విజయం. వారికి సంకెళ్లేయడం ఉత్సవం. రైతులను మోసం చేయడం ఓ విజయం. వారికి ఉరితాళ్లేయడం ఉత్సవమని ఆడబిడ్డలను ఆగం చేయడం.. వారి కన్నీళ్లు విజయోత్సవాల అని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మోసం చేయడం.. ఉన్న ఇండ్లు కూల్చడం.. రుణమాఫీ చేస్తమని మాట తప్పడం.. అప్పులకు నోటీసులివ్వడం ఏడాది అరాచక పాలనే కాంగ్రెస్ విజయాలా? ప్రజల చావులు, వారి గోసలే ఉత్సవమా? ఇవి విజయోత్సవాలు కాదు వికృత ఉత్సవాలని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అసాధ్యమని తెలిసినా మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఎలా మోసం చేస్తుందో ప్రజలకు అర్థమవుతోందని తాము అమలు చేయలేమని తెలిసినా ఎన్నికలలో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి అవి అయిపోగానే మరో ఎన్నికల్లోనూ అవే హామీలతో గారడీలు చేస్తూ ప్రజలను నిట్టనిలువునా మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇది ప్రజలకు అర్థం కావడంతో వారి ముందు దోషుల్లా నిలబడుతున్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఎన్నికల్లో అమలు కాని హామీలనిచ్చి రాష్ట్రాల ప్రగతి పథాన్ని దివాళా దీశారు. ఇది ఆయా రాష్ట్రాల ప్రజలను దారుణంగా మోసం చేయడమేనని ఇలాంటి నైతికత లేని రాజకీయాలకు పేదలు, యువత, రైతులు, మహిళలు మొదలైనవారు బాధితులవుతున్నారు. అర్హులకు అందాల్సిన ప్రయోజనాలను తిరస్కరించడం తోపాటు అమల్లో ఉన్న పథకాల ద్వారా అందాల్సిన లబ్ధిని అందించకుండా వాటిని కూడా నిర్వీర్యం చేశారు. అధికారం కోసం కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారమని చెప్పి తెలంగాణ ఆడబిడ్డలను మోసం చేసిండు దగాకోరు రేవంత్. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టు తులం బంగారం ఏమైందంటూ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ నిలదీశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, నియోజకవర్గ యాత్ర సహ ప్రముఖ్ బైరి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, గడల కుమార్, మాచర్ల దీన్ దయాళ్, పైర్థ ఆనంద్, మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్ కాసు శిల్ప, గోవింద్ సింగ్, భరత్ వీర్, రాష్ట్ర, జిల్లా నాయకులు, బిజెపి కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, బీజేవైఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.








## ఇటీవల మృతి చెందిన కమ్యూనిస్టు పార్టీ కుటుంబాల ను పరామర్శించిన.. . మాజి ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

.ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలములోని గోపాల్ పూర్ గ్రామములో ఎ ఎస్ ఐ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రభాకర్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెంద గా వారి కుటుంబన్నీ పరామర్శించి ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతు లకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని అమలు



చేయుటకు పదివేల కోట్ల అవసరం ఉన్నదనీ 21 వేల కోట్ల రూపాయలు ఇప్పటికి విడుదల చేసి రైతాంగాన్ని పూర్తి రుణమాఫీ చేయుటకుకృషిచేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరినట్లుగా అన్నారు. ఆర్ గ్యారంటీ ల హామీలను అమలు చేయుటకు వేగవంతం గా కృషి చేయాల్సిందిగా అన్నారు అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి తో పాటు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు ..జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి.. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ మండల కార్యదర్శి ఉట్కూరు రాములు నాయకులు కర్రే లక్ష్మణ్ నిమ్మల మనోహర్.. రాజమౌళి... రాజు.. రవీందర్... లలిత తదితరులు పాల్గొన్నారు

## ప్రజాభవన్ ముట్టడిని జయప్రదం చేయండి

ఐనవోలు,ప్రభాతవా ర్త

ఈనెల తొమ్మిదిన గొల్ల కురుమలచే ప్రజాభవన్ ముట్టడిని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు బుధవారం జిఎంపిఎస్ ఆధ్వ ర్యంలో తాసిల్దార్ విక్రమ్ కుమార్ కి జిఎంపిఎస్ ప్రతినిధి బృందం గో ర్ల కాపరుల సమస్యలు పరిష్కరిం చాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు మాట్లాడుతూ గొల్లకురుమలకు 2లక్షల నగదు బ దిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పం పిణీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తున్నందుకు గాను నిరసనగా గొ ర్రెలు మేకల పెంపకందార్ల సంఘం జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తొమ్మిదిన ప్రజాభవన్ ము ట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గొల్ల కురుమలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తీరు ను వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారం లోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవ త్సరం గడుస్తున్నా హామీకే పరి మితమైందని విమర్శించారు. మరోవైపు సంవత్సరం గడిచిందని ప్రభుత్వం సంబరాలు జరుపుకో వడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు రాజారపు రాజు మాజీ సర్పంచ్ కావటి స్వామి పొన్న ఎల్లయ్య రత్నగిరి రాజు రాజారపు అశోక్ ఈరబోయిన చంద్రయ్య వీర బోయిన రాజు కావతి.భజ్యలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా ఏర్పాటు.

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఎంఈఓ చదువుల సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పాటల పోటీలు పరుగు పందెం, కుర్చీ పరుగు నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగిందనీ ఈ సందర్భంగా ఎంఈఓ అన్నారు. ఉద్దేశించి ఎంఈఓ చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే ఉపకరణాల పంపిణీ , రవాణా బత్యం ,ఎస్కార్ట్ అలవెన్స్ లపై మాట్లాడారు వైకల్యాలు రావడానికి గల కారణాలను తెలుపుతూ వాటి నివారణ మార్గాలను సూచించారు. కావున ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వివక్షతో చూడకుండా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఈ అర్ పి సుమన్ . సిఆర్పిలు పబ్బు రాజు ,మర్రి రవికుమార్ కంప్యూటర్ ఆపరేటర్ సురేష్ మెసెంజర్ నరసిన్హగ విద్యార్థులు, తల్లిదండ్రులు మొదలగువారు పాల్గొన్నారు.



## మండల యూత్ అధ్యక్షునిగా జక్కుల అనిల్

భీమదేవరపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త:

భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కుల అనిల్ ఎంపికయ్యారు. బుధవారం రోజున నేషనల్ యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ఎన్నికల ఫలితాల సమీప అభ్యర్థి చిట్కూరు అనిల్ 641 ఓట్లు సాధించగా 961 ఓట్లు జక్కుల అనిల్ సాధించి యూత్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. యూత్ అధ్యక్షుడిగా ఎంపికైన అనిల్ ను మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ చిట్టంపల్లి ఐలయ్య మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊసకోయల ప్రకాష్ మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు ఆదరి రవీందర్ చంద్రశేఖర్ గుప్తా మాడుగుల గోపి శ్రీరామోజు రమేష్ గుడికందుల శంకరయ్య డబ్బా శంకర్ చిదురశివకుమార్ గజ్జల రమేష్ పెద్ద బోయిన హరికృష్ణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందించారు



# బంగ్లాదేశ్‌లో హిందూవులను రక్షించాలి

**- హిందూ ధర్మపరిరక్షణ సమితి**

**ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బంగ్లాదేశ్‌లో హిందూవులపై జరుగుతున్న దాడులు, స్వామి చిన్మయి కృష్ణదాస్ అరెస్టులను నిరసిస్తూ హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం హిందూ సమాజం అనేక వర్గాలు, అనేక క్షేత్రాలు, అనేక ధార్మిక సంఘాలు, కులసంఘాలు, ప్రజాసంఘాలు, సంఘటితమై భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నెహ్రూపార్కు నుంచి మొదలుకొని బస్టాండ్ చౌరస్తా వరకు కాషాయ ఓం జెండాలను, బంగ్లాదేశ్ హిందూవులను రక్షించాలనే ప్లకార్డులను చేతపట్టి మతఛాందస వాదులు, బంగ్లా ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బ్యానర్ ప్రదర్శన చేస్తూ హిందూవులను కాపాడాలనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జైశ్రీరామ్, భారత్ మాతాకీ జై నినాదాలతో కూడళ్లు మారుమోగాయి. అనంతరం బస్టాండ్ కూడలిలోసమావేశం ఏర్పాటు చేసి నిర్వాహకులు, ప్రముఖులు హిందూత్వ వాదులు, వివిధ సంఘాల నేతలు



ప్రసంగించఆరు. అనంతరం చౌరస్తాలో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో అయ్యప్పదేవాలయ ప్రధానార్చకులు కాసోజు రాజేశ్వరాచార్యులు మాట్లాడుతూ హిందూవులు ప్రపంచ శాంతిని శ్రేయస్సును కోరుకుంటారని అటువంటి వారిపై దాడులు జరగడం బాధాకరం అన్నారు. వెంటనే హిందూవులు జాగృతం కావాల్సిందిగా, ఐక్యతను చాటిచెప్పాల్సిందిగా కోరారు. ధర్మానికి, హిందూ సమాజానికి హాని జరిగితే హిందూవులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి డా.ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం చచ్చిపోయిందా, కోటిన్నర జనాభాతో మైనార్టీలు బతుకుతున్న హిందూవులకు రక్షణలేదని, హిందూవులపై, దేవాలయాలపై, సాధువులపై మహిళలపై దాడులు జరుగుతుంటే కక్షపూరితంగా మాత చాందసవాదులు దేవాలయాలను కూల్చివేస్తూ హత్యలు, అత్యాచారాలు, దాష్టికాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నియంత్రించాల్సింది వదిలేసి, స్వామి కృష్ణదాస్‌ని అరెస్ట్ చేయడం అత్యంత దారుణమైన చర్య అని ఆవేదన వ్యక్తంచేశారు. అతని న్యాయవాదిపై భౌతికదాడి చేయడం హేయనీయం అన్నారు. హిందూవులు కోరుతున్న ప్రత్యేక హిందూ మంత్రిత్వశాఖ, హిందూ మైనార్టీ పరిరక్షణ చట్టం వంటి డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఐక్యరాజ్యసమితి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, ఆర్యసమాజ్ కు చెందిన బైరి అంజయ్య, అయ్యప్ప సేవాసమితి రామిని శ్రీనివాస్, శివరాజ్‌యాదవ్, గుర్రం నాగరాజు, ఎనగందుల కృష్ణ, ధనుంజయ ప్రభు, కమలేష్; యాదగిరి, ఉమేష్, వెంకటేశ్, వివిధ సంఘాలు, దేవాలయాలు, కులసంఘాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**- సీఐ పి.దామోదర్‌రెడ్డి**

*జనగామ టౌన్, డిసెంబరు4 ప్రభాతవార్త :*



ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం నెహ్రూపార్కు ఏరియాలో ఎస్ఐ చెన్నకేశవులు, ఇతర సిబ్బందితో కలిసి సీఐ దామోదర్‌రెడ్డి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. అనంతరం సీఐ పి.దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని, వివిధ మండలాల నుంచి జనగామ పట్టణానికి విచ్చేసే వాహనదారులు అందరూ కూడా నియమ నిబంధనలు పాటించాలన్నారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, అదేవిధంగా ట్రిపుల్ రైడింగ్ వెళ్లకూడదని, వాహనదారులు తమ వెంట తమ వాహనానికి సంబంధించిన అన్నిరకాల పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లో వాహనాన్ని డ్రైవ్ చేయడానికి ఇవ్వకూడదని, మద్యం తాగి ఎవరూ కూడా వాహనాన్ని నడపరాదని సూచించారు. మీ వాహనాన్ని సరైన పద్ధతిలో పార్కు చేసే విధంగా చూడాలని, పట్టణంలోని దుకాణదారులు మీ దుకాణం ముందు పార్కు చేసిన వాహనాలను ఒక క్రమపద్ధతిలో ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. అదేవిధంగా పట్టణంలోని అడ్డాలలో ఉండే ప్రైవేటు ట్రావెల్స్, ఆటోలు ఇతర ప్రైవేటు వాహనాలు అన్ని కూడా వారికి నిర్దేశించిన ప్రదేశంలో తప్ప మరే స్థలంలో కూడా పార్కు చేయకండా ట్రాఫిక్ వారికి సహకరించాలని తెలిపారు. వాహనదారులందరూ తమ వాహనానికి మోటారు వాహనాల చట్టంలో పేర్కొన్న విధంగా తమ నంబర్‌ప్లేట్ ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు. నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపట్ల కఠినచర్యలు, జరిమాన తప్పదని ఈసందర్భంగా సీఐ హెచ్చరించారు.

## పోలీసుల పట్ల ప్రజలకు భరోసా కలిగించాలి

**- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా**

*రఘునాథపల్లి, డిసెంబరు4 ప్రభాతవార్త :*



పోలీసులపట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌ను సీపీ తనిఖీ చేశారు. ముందుగా సీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అనంతరం సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా స్టేషన్ రిసెప్షనన సిబ్బంది పనితీరును పరిశీలించడంతోపాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు నిందితుల అరెస్ట్, రౌడీషీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను సీపీ స్టేషన్ ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చేప్రజలపట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. అనంతరం సీపీ పోలీస్‌స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు. తనిఖీల్లో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ట్రైనీ ఐపీఎస్ మనాన్‌భట్, ఏసీపీ భీంశర్మ, ఎస్ఐ డి.నరేష్, ట్రైనీ ఎస్ఐ సోని, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అర్జుల అరుణ్‌రెడ్డి

*తరిగొప్పుల, డిసెంబరు4 ప్రభాతవార్త :*



ఇటీవల కాంగ్రెస్ మొబైల్ ఆన్‌లైన్ సభ్యత్వాల నమోదుతోపాటు యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నిక పొందుపరిచారు. మండలంలో మొత్తం 605 సభ్యత్వాలు నమోదు కాగా, 532సభ్యత్వాలు నమోదు చేసిన మండలకేంద్రానికి చెందిన అర్జుల అరుణ్‌రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తన బాధ్యతను నమ్మకంగా నిర్వహిస్తానని తెలిపారు.

## కేజీబీవీ- మోడల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు4 ప్రభాతవార్త :*



సమాజంలో గుర్తింపు గౌరవానికి చదువే మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోగల కేజీబీవీ మోడల్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా పాఠశాలల్లోని వంటగదిని పరిశీలించి పరిశుభ్రత చర్యలు పాటించాలని సిబ్బందికి సూచించారు. అలాగే వంట సరుకులను పర్యవేక్షించి కాలాతీతమైన వాటిని మార్చాలని, కుళ్లిన కూరగాయాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించరాదని, విద్యార్థులకు నాణ్యమైన శుచికరమైన ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించి వారిలో మరింత ఉత్సాహాన్ని పెంపొందించారు. విద్యార్థులు నిరంతరం కృషిచేయాలని, చదువుతోనే అభివృద్ధి అని, ఇష్టంగా చదివి టెన్త్‌లో టెన్‌జీపీఏ సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మండలంలోని నమిలిగొండలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ధాన్యం తేమశాతం, కేంద్రంలో ఆరబోసిన ధాన్యంకుప్పలు, కొనుగోళ్ల రిజిష్టర్ల వివరాల గురించి ఆరా తీశారు. తూకం వేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని,ఓపీఎంఎస్‌లో కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని కేంద్ర నిర్వాహకలకు సూచించారు. తనిఖీలోకలెక్టర్ వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో నర్సింగ్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

*బచ్చన్నపేట, డిసెంబరు4 ప్రభాతవార్త :*

బచ్చున్నపేటలోని కేజీబీవీ విద్యాలయంలో ఖాళీగా ఉన్న నర్సింగ్ టీచర్ పోస్టుకు గెస్ట్ ఫ్యాకల్టీ ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రత్యేకాధికారిని గీత తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి మాత్రమే నర్సింగ్ పాఠాలు బోధించేందుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వేతనం నెలకు రూ.23వేలు ఉంటుందని, బీఎస్సీ నర్సింగ్ చేసిన మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 5లోగా కళాశాలలో సంప్రదించాలన్నారు.

## ఖిలాషాపురం కేజీబీవీ పాఠశాలను తనిఖీచేసిన డీఈవో

*రఘునాథపల్లి, డిసెంబరు4 ప్రభాతవార్త :*

మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలను జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రమేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వంటగది శుభ్రత, స్టోర్‌రూంలో భద్రపరిచిన సామాగ్రిని, తరగతి గదులు సందర్శించి పరిశీలించారు. అనంతరం టెన్త్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే విధంగా చదువుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి సలహాలు, సూచనలు అందచేశారు. అనంతరం విద్యార్థులతోపాటు మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో జీసీడీఓ గౌసియాబేగం, పాఠశాల స్పెషల్ ఆఫీసర్‌సునీత, సీఆర్‌పీ శ్రీనివాస్, పాఠశాల సీఆర్‌టీఎస్ బృందం, ఇతరులు పాల్గొన్నారు.



# హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

**-బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త

పేద మధ్యతరగతి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో నర్సంపేట నియోజకవర్గం యాత్ర ప్రముఖ కట్ల రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై చార్జ్ షీట్ విడుదల మరియు పత్రిక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి చార్జ్ షీట్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని పత్రికా సమావేశం ముఖంగా డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇల్లులేని నిరుపేదలకు గృహ నిర్మాణానికి




ఇందిరమ్మ ఇల్లు పేరిట నాలుగు లక్షల రూపాయాలు మంజూరు చేస్తా అని చెప్పారు కానీ ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. కావున ఇప్పటికైనా మీరు రాహుల్ గాంధీ ఇందిరా గాంధీ సోనియా గాంధీ సంకర గాంధీ ఏ పేరు అయన పెట్టుకో కానీ ఇచ్చిన హామీ మాత్రం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సపాట మిర్చి పండించే ఏకైక ప్రాంతం నర్సంపేట నియోజకవర్గం కావున ఈ ప్రాంతంలో గత 40 సంవత్సరాల నుండి క్రితం నుండే ఖానాపురం మండలం అశోక్‌నగర్ ప్రాంతంలో మిర్చి పరిశోదక కేంద్రం ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చిన ముగ్గురు ఎమ్మెల్యేలు మారిన ఆ హామీ ఎప్పటి వరకు నెరవేరలేదన్నారు. నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వ జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా 67 కోట్ల పైచిలుకు నిధులు మంజూరు చేస్తే ఆ ప్రభుత్వం మెడికల్ కళాశాలకు కనీసం సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటి వరకు పట్టణంలో పలు కాలనీలు కనీస వసతులు నోచుకోని పరిస్థితి ఉందన్నారు. వెంటనే పేరుకుపోయిన సమస్యలతో పాటు కొత్త రేషన్ కార్డులు మంజూరి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు, నర్సంపేట, కాంటెస్టెండ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, అజ్మీర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాదాకృష్ణ, బానోతు వీరన్న, మల్యాల వినయ్ పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఇస్కాన్ స్వామి చిన్మయ దాస్ ప్రభువును వెంటనే విడుదల చేయాలి

నర్సంపేట,డిసెంబర్ 4, ప్రభాతవార్త




నర్సంపేట పట్టణంలో బాంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్నటువంటి దాడులకు నిరసనగా అలాగే ఇస్కాన్ స్వామి చిన్మయ దాస్ ప్రభువును వెంటనే విడుదల చేయాలని హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోతే సమ్మిరెడ్డి, ఉపాధ్యక్షులు అంద్రు వజన, విహెచ్‌పి కార్యదర్శి వేల్పుల శ్రీధర్ మాట్లాడుతూ బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్నటువంటి దాడులపై మరియు స్వామీజీల అరెస్టలపై యావత్ ప్రపంచ దేశాలు స్పందించాలి అని అన్నారు. అక్కడ బలవంతంగా ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న హిందువులను భయపెట్టి దాడులు చేస్తూ రాజీనామా చూపిస్తూ దేవాలయాలపై దాడులు చేస్తూ అక్కడి హిందువుల మాన ప్రాణాలు తీసున్నారని అన్నారు. తక్షణమే యూఎన్‌ఓ కూడా స్పందించి బాంగ్లాదేశ్‌లో మైనార్టీగా ఉన్న హిందువుల హక్కులను కాపాడాలని కోరుతూ ప్రపంచ హిందువులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘాల నాయకులు, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు,.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా చీర వెంకటనారాయణ

నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట టౌన్ ఉపాధ్యక్షులుగా చీర వెంకటనారాయణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సోల్తీ సారయ్య గౌడ్, వరంగల్ జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం (వరంగల్) వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్ యాదవ్ సంయుక్తముగా ఒక ప్రకటలో తెలిపారు. చీర వెంకటనారాయణ మాట్లాడుతూ గతంలో పలు రైతు ఉద్యమాల్లో మరియు ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకముంచి బిసి సంఘంలో ఉపాధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు నా సహాయశక్తుల, శక్తి వంచన లేకుండా బీసీలకు జరుగుతున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక అణిచి వేతను వ్యతిరేకిస్తూ బీసీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్తీ రవి, టౌన్ అధ్యక్షులు గందురవి, డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేశం, జిల్లా అధికార ప్రతినిధి పంజాల వెంకట్ గౌడ్, డివిజన్ అధికార ప్రతినిధి గండి లింగయ్య గౌడ్, బిసి నాయకులు బైరి నాగరాజు, సోల్తీ అనిల్, గందు నవీన్, రాజేష్, మోహన్, రాజు, సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పంబా ఆరాట్ మహోత్సవ కార్యక్రమానికి పెద్దికి ఆహ్వానం

నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త

శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పంబా ఆరాట్ మహోత్సవ కార్యక్రమానికి ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌తో పాటు పలువురు స్వాములు నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిని బుధవారం ఆహ్వానించారు. అయ్యప్ప స్వామి భక్తునికి గత 21 సంవత్సరాలుగా పంబాఆరాట్ మహాన్నదాన(పంబా సద్ది) కార్యక్రమానికి దాతగా పెద్ది సుదర్శన్‌రెడ్డి నిర్వహిస్తున్నారన్నారు. అధ్యక్షులు సైఫ సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, ఇతర ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.



## అయ్యప్పదేవాలయంలో మహాన్నదానం

నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త



శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో మహాన్నదాన కార్యక్రమాన్ని ఆలయ సేవా చారిటబుల్ టస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి గురుస్వాములు, మాలాదారులు, భక్తులు, మహాన్నదాన దాతలు ప్రత్యేక పూజలను నిర్వహించి మహాప్రసాద కార్యక్రమం, పడిపూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు సుంకరి సుప్రియ సంతోష్‌రెడ్డి, బండారి సిరివెన్నెల అరుషి, మామిడి పద్మ సదానందం, దేసు రాధిక సంపత్, తాల్లపల్లి కల్పన రాము, కొప్పు సుమతి సుధాకర్, అలేటి దైవిక, చెలకలపల్లి శ్రీమాత రమేష్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం అధ్యక్ష కార్యదర్శుల నియామకం

చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త



తెలంగాణ బీసీ సంక్షేమ మహిళా అధ్యక్ష కార్యదర్శులను నియమించినట్లు ఆ సంఘం నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. అధ్యక్షురాలుగా బండి విజయ, ప్రధాన కార్యదర్శిగా కారుపోతుల శ్రీదేవి, గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా ముంజ లక్ష్మిలను నియమిస్తూ నియామక పత్రాలు అందివ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఎల్లప్పుడు ఐక్యతను చాటుకోవాలన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. అలాగే నూతన మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కోనాపురంలో గర్భకోశ చికిత్స శిబిరం

చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని కోనాపురం గ్రామంలో బుదవారం ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా పశుగణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చికిత్స విభిరంలో వైద్యాధికారులు డాక్టర్ రాధిక, డాక్టర్ మంజిలాల్‌లు పాల్గొన్నారు. పశువులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి టీకాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో పశువులకు గర్భకోశ వ్యాదుల పరీక్షలు చేయించి చికిత్స అందించాలన్నారు. తద్వారా పశువులు ఆరోగ్యవంతంగా ఉంటాయన్నారు. ఇందుకు గోపాలమిత్రలు అందుబాటులో ఉన్నందున అవకాశాన్ని పాడిరైతులు వినియోగించుకోవాలన్నారు. గోపాలమిత్రలు సూపర్‌వైజర్లు, ఎండి జహంగీర్, కల్లెపు ప్రసాద్, రమేష్, లక్ష్మీనారాయణ, సిహెచ్ ప్రసాద్, మధూకర్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరళిస్తున్న వారిపై కేసు నమోదు

చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త

అక్రమంగా గంజాయి తరళిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. నెక్కొండ సీఐ చంద్రమోహన్ ఆదేశాల మేరకు నర్సంపేట నెక్కొండ రహదారి అమీనాబాద్ మోడల్‌స్కూల్ వద్ద వాహనాల తనిఖీలు చేయడం జరిగిందన్నారు. అనుమానస్పదంగా వెళుతున్న ఆటోను గుర్తించి సోదాలు చేయడం జరిగిందన్నారు. ఇందులో 7 కిలోల ఎండు గంజాయి లభించగా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు బాద్యులైన ఒడిశ రాష్ట్రానికి చెందిన సీమాన్‌చల్, సుదాస్నాలపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# మంత్రి రాజనర్సింహాను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పిఎస్



మహబూబాబాద్, డిసెంబర్4 ప్రభాతవార్త: ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదిర్శ కోంద్రు ఎల్లయ్య, ఎమ్మార్పిఎస్ రాష్ట్రఅద్యక్షులు మేడి పాపయ్యమాదిగ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను, ముఖ్యమంత్రి సలహాదారులు వేంనరేందర్‌రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్బంగా వారికి పుష్పగుచ్చాలు అందించి శ్యాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్బంగా మానుకోట పట్టణంలోని 17వవార్డు జగజీవన్‌రామ్, కెటిఆర్ కాలనీలోని పలుసమస్యల పట్ల వినతి పత్రం అందించి వారు మాట్లాడారు. కాలనీలో అంతర్గత సీసీరోడ్లు, సైడ్‌డ్రైనేజీ కాలువల నిర్మాణం, పలు మౌళిక వసతులు కల్పించాలని కోరారు. కెటిఆర్ కాలనీలో నివాసముంటున్న సుమారు 150 నిరుపేద కుటుంబాలు నివసిస్తున్నారని, సరియైన ఇండ్లు లేక అలస్థలు పడుతున్నారని ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అంతేకాకుండా నడవడానికి సరియైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు మంత్రి రాజనర్సింహ, ముఖ్యంత్రి సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలతో మాట్లాడి సిసిరోడ్ల నిర్మాణం, పలు మౌళిక సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయిస్తామని, ఇండ్లులేని అర్హులైన నిరుపేదలకు ఇంధిరమ్మ ఇండ్లు నిర్మాణ జరిగేటట్లు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకపోడు సంఘం జిల్లా అద్యక్షులు పులిశ్రీను, జగజీవన్‌రామ్‌కాలనీ అద్యక్షులు ముప్పు గుట్టయ్య, మహజన మహజణాసంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ రాధ ఎమ్మార్పిఎస్‌మమిళా అద్యక్షురాలు కుక్కల సుధారాణి, దేవి, ఉపేందర్, గుంజెబాబు, నీరుడు బాలరాజు, కుక్కల భాను, మల్లెపాక ఉమా, గద్దల లలిత, జినక మాధవి, జ్యోతి, దేశబోయిన సతీష్, సత్యపాల్, తదితరులున్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :




విద్యార్థులు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.పి.వరలక్ష్మీ అన్నారు. కేయూ పీజీ కళాశాల సుబేదారిలో మొదటి సంవత్సరం విద్యార్థుల కొరకు ఇండక్షన్ కార్యక్రమంను కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.పి.వరలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.బైరి నిరంజన్, డా.ఇ.రాజు, డా.వి.నవీన్, డా.నరేందర్, డా.ఉప్పలయ్య, డా.రవీందర్, డా.రాజు, డా.శంకర్, డా.కిరణ్‌కుమార్, డా.రమాదేవి, డా.సరిత, పూజిత, రజిత, చంద్రకళ, శారద, అధ్యాపకేతర బృందంతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**అబూజ్ మఢ్ లో కొనసాగుతున్న కాల్పులు**

**భారీగా మావోయిస్టుల మృతి..?**

చర్ల ప్రభాతవార్త,డిసెంబర్ :

ఛత్తీస్‌గడ్ నారాయణపూర్ జిల్లా అబూజ్ మఢ్ ఆటవి ప్రాంతంలో భుదవారం భారీ ఎన్ కౌంటర్ జరిగిందని చత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు నారాయణపూర్ కొండగావ్ జిల్లాల డిఆర్జీ బలగాలు బిఎస్ ఎఫ్ అధ్వర్యంలో అబుజ్ మఢ్ ఆటవి ప్రాంతంలో జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో మావోయిస్టులకు బలగాల మద్య భారీగా కాల్పులు జరిగాయి.కాల్పులు అడపాదడపా ఇంకా కొనసాగుతున్నందన పూర్తి వివరాలు తర్వాత తెలియజేస్తామని వెల్లడించారు.

## ఫారెస్ట్ అధికారి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు

దుమ్ముగూడెం,ప్రభాతవార్త

దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని పర్ణశాల సెక్షన్ సీతానగరం గ్రామంలో అటవీశాఖ నూతనంగా నిర్మించిన భవనాన్ని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం ప్రారంభించారు తెలంగాణ ప్రభుత్వం అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ నూతన భవనాన్ని అటవీశాఖ అధికారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. దుమ్ముగూడెం రేంజ్ అధికారి భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు కుంజ శ్రీనివాస్ మట్ట శివాజీ అన్నెం సత్యనారాయణ మూర్తి పలువురు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాగంటి సోదరులు

**తండ్రికి తగ్గ తనయులు అంటూ పలువురు కితాబు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు అవకాశం ఉన్న మేరకు తోటి వారికి సహాయం పడటమే మాగంటి సూర్యంకిచ్చే నివాళి అని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు,రమేష్ బాబులు స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా గుడి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి వృద్ధులకు దివ్యాంగులకు శీతాకాల నేపథ్యంలో షిరిడి సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జ్ఞాపకార్థం దుప్పట్లను పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాగంటి సూర్యం పేరు మీద అన్నదానంతో పాటు వృద్ధులకు దివ్యాంగులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో విద్యాసంస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది ఈ ప్రాంత విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన మాగంటి సూర్యం మన మధ్యలో లేకపోయినా ఆయన చూపిన బాటలో పయనిస్తూ ఆన ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతిక్షణం శ్రమిస్తామని హామీ ఇచ్చారు.

## మేలుకోకపోతే భారిముప్పే

**-పర్యావరణ విధ్వంసం మూలానే భూకంపాలు**

**-మొక్కలునాటి సంరక్షించుకోవాలి**

**-నేనుసైతం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సలీమ**

మహబూబాబాద్, డిసెంబర్4 ప్రభాతవార్త:



పర్యావరణ విధ్వంసం చేయడాన్ని, చెట్లనరికివేత, కొండలను పిండివేతను అడ్డుకోవాలని, విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోక పోతే భవిష్యత్‌లో ముప్పులను ఎదుర్కోవాల్సి ఉంటుందని ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మమ్మద్ సలీమ పిలుపునిచ్చారు. పట్టణంలో భూకంపం సంభవించడాన్ని దృష్టిలో పెట్టుకొని బుధవారం పట్టణంలో సంస్థ ఆద్వర్యంలో ఫ్లెకార్డులతో అవగాహన కల్పిస్తు ప్రదర్శననిచ్చారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు మానవులు తెలిసి తేలిక అవగాహన లోపంతో చేస్తున్న పర్యావరణాన్ని విధ్వంసంను ఇప్పటికైనా అడ్డుకోకపోతే భవిష్యత్‌లో భారిమూల్యం చెల్లించుకోకతప్పదని సూచించారు. ప్రజలు అవసరానికి మించి భూవనరులను కొల్లగొట్టుతుండటం వలన పర్యావరనం ప్రమాదం భారిన పడుతుందన్నారు. చెట్లను కలపగా,కొండలను కంకరరాళ్ళ కోసం కొండలను పిండి చేస్తు పకృతిని ద్వంసం చేస్తున్నారని, ఇప్పటికైనా అవగాహన కల్పించుకొని పర్యావరణ ద్వంసాన్ని అడ్డుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి మొక్కలు నాటడం ఒక యజ్ఞంలా పూనుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

జయశంకర్ వార్త

## నీరు పుస్తక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :



కేయూ అర్థశాస్త్ర అధ్యాపకులు పాలకమండలి సభ్యులు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యసురేష్‌లాల్ రచించిన " ద నీరు" అనే పుస్తకాన్ని కేయూ వీసీ ఆచార్యప్రతాప్‌రెడ్డి ఉపకులపతి చాంబర్‌లో విడుదల చేశారు. ఈసందర్భంగా వీసీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నీరు దాని ప్రాధాన్యత గురించి పుస్తకంలో అద్భుతంగా వివరించారని తెలిపారు. పుస్తక రచయిత ఆచార్య సురేష్‌లాల్ మాట్లాడుతూ నీరు ఆధ్యాత్మికత లింగ, పర్యావరణ ధృక్కోణాలు ఈ పుస్తకంలో సవివరంగా వివరించామని తెలిపారు. డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా డా.రామ్‌కిషన్ మాట్లాడుతూ నీటి ప్రాధాన్యతను పర్యావరణ కోణంలో ఆధ్యాత్మికతను జోడించి వివరించిన అంశాలు సమాజానికి చాలా ఉపయోగపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి యుఎస్ఏ కు చెందిన బండారి భాస్కర్ పాల్గొన్నారు.

## యూనివర్శిటీ మహిళా కళాశాలలో ఉచిత వైద్యశిబిరం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :



యూనివర్శిటీ మహిళా కళాశాల సుబేదారిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది సహకరాంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.మధుశ్రీ తెలిపారు. మెడికల్ క్యాంపులో డా.పి.చార్లీనా, వారి సిబ్బంది బీపీ, షుగర్, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వయసుతోసంబంధం లేకుండా అనేక శారీరక మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, అవి తీవ్రస్థాయికి వెళ్లకముందే ప్రతీ ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. డా.పి.చార్లీనా వైద్యపరీక్షల అనంతరం తగిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.కవిత, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ ఇంటర్ యూనివర్శిటీ మహిళల చెస్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :



కేయూ సౌత్ వెస్ట్ ఇంటర్ యూనివర్శిటీ మహిళల చెస్‌జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య తెలిపారు. విశాఖపట్నం గీతం యూనివర్శిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని క్రీడా కార్యదర్శి తెలిపారు. క్రీడాకారులకు వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

# ఉపేందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బయ్యారం ఉపాధ్యాయులు

బయ్యారం,ప్రభాత వార్త, డిసెంబర్ 4



ఇటీవల రోడ్డు ప్రమాదం సంభవించి అకాల మరణం చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, గంధంపల్లి నివాసి సండ్ర ఉపేందర్ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని బయ్యారం మండల ఉపాధ్యాయులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు భద్రునాయక్ మాట్లాడుతూ 44 సం, వయసు వచ్చేవరకు ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించి మొదటి నెల జీతం అందుకోకుండానే అలా జరగడం బాధాకరమని, ఇలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రావద్దని, ఇటువంటి పరిస్థితుల్లో ధైర్యంగా ఉండి జీవనం సాగించాలని వారి సతీమణిని, తల్లి కి ,పిల్లలకు మనోధైర్యం కల్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ఉపాధ్యాయులు రవీందర్, బిచ్చనాయక్, రూప్ల నాయక్, రవి, వీరన్న, దస్తగిరి, కృష్ణ, ఆవు నూరి రవి, శ్రీకాంత్, భావు సింగ్, రాము, రాజా, రాంజీ, రవీందర్ రావు, డీస్. కిషన్ , సత్యనారాయణ సింగ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి!

మరిపెడ ప్రభాతవార్త డిసెంబర్4



వివిధ ప్రభుత్వ విద్య శాఖలో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర సర్వ శిక్ష అభియాన్ సంఘం జిల్లా అధ్యక్షులు జానకి రాములు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఈ మేరకు మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి ని గాదే .అనిత దేవికి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ! గత కొంత కాలం నుండి..ఐ.ఈ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెసెంజర్,ఐ.ఎ.శి.శి, కేర్ గివెర్ గా విద్యాశాఖ కార్యాలయాలలో విధులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు పోషించుకోలేక రోడ్డున పడే దుస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర సర్వ శిక్ష అభియాన్ సంగం పిలుపుమేరకు ఈ నెల 6 ,7,వ తారీఖున రిలే నిరాహార దీక్షలు, 9,నుండి నిరవధిక సమ్మెను చేపడుతున్నట్లు వారు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు అధికారంలోకి రాగానే ఒక సంవత్సరంలోగా మీ అందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, సంవత్సరం కాలం గడుస్తున్నా ఇప్పటికీ హామీలు నెరవేర్చలేదని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి మానవతా దృక్పథంతో మమ్ములను పర్మినెంట్ చేయాలని తెలిపారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్య శ్రీనివాస్, రవీందర్, నరేష్, సృజన, జ్యోతి, రమేష్ తదితరులు ఉన్నారు.

## మండలంలో అకస్మాత్తుగా భూకంపనాలు

గార్ల, డిసెంబర్4 ప్రభాతవార్త:

మండలంలో అన్ని గ్రామాలలో అకస్మాత్తుగా భూమికంపిచినట్టు కావడంతో ఒక్కసారిగా ప్రజలు భయాందోళనలు చెందారు. బుధవారం ఉదయం గం.7.27ని.ల సమయంలో భూమి కొన్ని సెకండ్ల పాటు కంపించుకుంటు వెళ్ళినట్లు దీంతో ఒక్కసారిగా మండల ప్రజలు ఉలిక్కిపడి ఎంచేయాలో తెలియక ఇంట్లో ఉన్నవారు బయటకు, బయట ఉన్నవారు రోడ్డు మీదకు పరుగులు తీశారు. సెకండ్ల పాటు కొద్దిగా భూమి కంపించడంతో ఇంట్లోని సామానులు కదలడం, పైనుండి తేలికపాటి వస్తువులు కిందపడటం సెకన్లో జరిగిపోయాయని ఇరుగుపొరుగు వారు చర్చించుకున్నారు. మళ్ళి ఎప్పుడు వస్తుందో అని భయాందోళనలో పడ్డారు.

# అపరిచితుల పట్ల జాగ్రత్తలు వహించాలి

గార్ల, డిసెంబర్4 ప్రభాతవార్త:



అపరిచిత వ్యక్తుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ అన్నారు. సబర్‌జాగ్రుతిలో బాగంగా బుధవారం మండల పరిధి గోపాలపురం జిల్లాపరిషత్ పాఠశాలలో పోలీస్‌శాఖ ఆద్వర్యంలో సైబర్‌నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వ్యక్తిగత సమాచారం, ఆధార్‌నంబర్, బ్యాంకు వివరాలు ఇతర వ్యక్తులు, అపరిచితులతో పంచుకోరాదని సూచించారు. ఫోన్‌లో అపరిచిత వ్యక్తుల ఫోన్ నంబర్ల నుండి ఓటిపిలు, లింకులు, ఒలెక్స్, పేటిఎం, గుగూల్‌పే, ఫోన్‌పే, కెవైసీ, అప్‌డేట్ చేసుకోమని వచ్చే మెసేజ్‌ల పట్ల స్పందించరాదని, తెలియకుండా సైబర్‌నేరాలకు గురైతే వెంటనే 1930టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్‌చేయాలని సూచించారు. బహుమతులు, లోన్, లాటరీతగిలిందని, డబ్బులు వస్తాయని అంటు ఎరచూపుతూ వచ్చే మెసేజ్‌లతో మోసపోవద్దని అవగాహన కల్పించారు. పోలీస్‌సిబ్బంది రామనర్సయ్య, భిక్షం, వెంకటప్రసాద్, వి.రాము, శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోకాళ్ళ రామచంద్రు, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

## సంబరాలు చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

గార్ల, డిసెంబర్4 ప్రభాతవార్త:



గార్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలపరిధి గుంపెళ్ళగూడెం గ్రామానికి చెందిన అందనాల రాజీవ్‌నాయుడు ఎన్నికకావడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసి సంబరాలు చేశారు. మండల వ్యాప్తంగా పార్టి తరుపున నిలిచిన నలుగురిలో అందనాల రాజీవ్‌నాయుడు 746ఓట్లు రావడం, ఎన్నిక కావడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు గుంపెళ్ళగూడెం గ్రామంలోని రాజీవ్ స్వగృహంలో కలిసి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో యూత్‌కాంగ్రెస్ ఆద్వర్యంలో అందనాల రాజీవ్‌నాయుడును శాలువాలు, పూలమాలలో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు. బాణాసంచా పేల్చి సంబురాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మండలవ్యాప్తంగా మంచి అభిమానం సంపాదించుకోవడం అభినందనీయమని మండలంలో పార్టి నిబంధనల మేరకు పార్టి బలోపేతానికి కృషి సల్పి భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవకు అంకితం కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, యూగ్ కాంగ్రెస్ మాజి ప్రసిడెంట్ గుగులోత్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాషా, భూక్య బాబులాల్, నాయకులు హతిరాంనాయక్, కోలకుమార్, బాదావత్ రవి, వెంకటేశ్వర్లు, సురేష్, అపదుర్తి రాము, రిత్విక్, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## సండ్ర ఉపేందర్ కుటుంబానికి పిఆర్‌టియు సంఘం ఆర్థిక సహాయం

బయ్యారం, ప్రభాత వార్త, డిసెంబర్ 4.



పిఆర్‌టియుటిఎస్ సంఘం బయ్యారం మండల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సండ్ర ఉపేందర్ టీచర్ కుటుంబాన్ని పరామర్శించి 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పి ఆర్ టి యు టి ఎస్ సంఘం బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమానికి కేవీస్ ఫౌండేషన్ చైర్మన్ అజ్మీర కోటేశ్వరరావు కూడా 2000 రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు వై. గాయత్రి, మండల ఉపాధ్యక్షులు భూక్యా రవి, సునీత,ఎమ్మెల్సీ ఎలక్షన్ కోఆర్డినేటర్ జి. రామారావు, వెంకట్రావు, సుధాకర్, శ్రీ లక్ష్మీ, నరసింహారావు, అజ్మీర రవి, ఇస్లావత్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## సంకపల్లి అశోక్ రెడ్డి ఇంట వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ

బయ్యారం, ప్రభాతవార్త, డిసెంబర్ 4



బయ్యారం మండలంలోని సంకపల్లి అశోక్ రెడ్డి నివాసంలో గురుస్వామి పెద్దినేని వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో అయ్యప్ప శరణు గోషతో మార్మోగింది. గురుస్వాములు, పూర్ణ స్వామి,శ్రీనివాస్ చారి అయ్యప్ప స్వాములు మంగళవారం రాత్రి 11 గంటలకు అయ్యప్ప స్వామి,పడిపూజ,పదునెట్టాంబది మహోత్సవం వైభవంగా జరిగింది.ప్రత్యేక వేదికపై గణపతి అయ్యప్ప సుబ్రమణ్య,వెంకటేశ్వర,దుర్గామాత ఉత్సవ మూర్తులకు అయ్యప్ప దేవాస్థాన అర్చకుడు మాధవన్ నంబూద్రిస్వామి, ప్రత్యేక పూజలను ఘణంగా నిర్వహించారు. అయ్యప్ప విగ్రహానకు పంచామృత అభిషేకం నిర్వహించి, అర్చన,అష్టోత్తర శతావలి జరిపారు.పదునెట్టాంబడిపి ప్రత్యేక పూజలను నిర్వహించిన గురుస్వామి అయ్యప్ప స్వాములచే కర్పూర హరతులను అందించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు చేసిన భజనలతో ఆ ప్రాంతం గీతాలు,దేవతా మూర్తుల పాటలతో మారు మోగింది.అయ్యప్ప స్వాములకు సివిల్ స్వాములకు అల్పాహారం అందించారు.అనంతరం అయ్యప్ప స్వాములకు తాంబూలాలు ఇచ్చి ఆనంద పరిచారు.అయ్యప్ప స్వాములు ఆంజనేయ మాల స్వాములు , భక్తులు పడిపూజ నిర్వాహకులను కుటుంబ సభ్యులను అన్నధాత సుఖీభవ అంటూ దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో వీరన్న,రాజేష్,జగదీశ్, వీరరెడ్డి,రవి,రామకృష్ణ రెడ్డి,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులుగా అందనాల రాజీవ్

గార్ల, డిసెంబర్4 ప్రభాతవార్త:

గార్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండల పరిధి ముల్కనూరు పంచాయితీ గుంపెళ్ళగూడెం గ్రామానికి చెందిన అందనాల రాజీవ్‌నాయుడు ఎంపికైనట్లు ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన యూత్‌కాంగ్రెస్ సంస్థాగత ఆన్‌లైన్ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా పార్టి తరుపున నలుగురు యువకులు మాళోత్ రంజిత్, గంగావత్ అశోక్, గుడిచుట్ట నాగేంద్రబాబు(నవీన్) పోటీచేశారు. మాళోత్ రంజిత్‌కు 149 ఓట్లు, గంగావత్ అశోక్‌కు 23ఓట్లు, గుడిచుట్ట నాగేంద్రబాబుకు 72ఓట్లు రాగా అందనాల రాజీవ్ నాయుడుకు 746ఓట్లు రావడంతో మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నిక కావడానికి మండల యువత నాపై అభిమానం, నమ్మకాన్ని ఉంచి మెజార్టిగా సహకరించినందుకు ఎన్నికైన రాజీవ్



కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని యువతి, యువ కులు ఎదుర్కోంటున్న సమస్యల పట్ల తక్షణంగా స్పందించి పరిష్కారానికి విధిగా కృషి చేస్తానని, అంతేకాకుండా మండలంలో కాంగ్రెస్ పార్టి గ్రామస్థాయి నుండి మరింత బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# బిఆర్ఎస్ తెలంగాణను అప్పులపాలు చేసింది

## ఎమ్మెల్యే డా.మురళినాయక్

ఇనుగుర్తి,డిసెంబర్ 4, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది బిఆర్ఎస్ పార్టీయేనని,తెలంగాణలో కాంగ్రేస్ అధికారంలోకి వచ్చాక అప్పులను అధిగమిస్తూ సంక్షేమపథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రేస్ ప్రభుత్వంనకే దక్కుతుందని స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రైతు వేధికలో ఎంపిడిఓ క్రాంతి అద్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవంలో బాగంగా ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ...తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంక్షేమ పథకాలు అములు చేస్తున్నామని, గృహాలక్ష్మి,గృహాజ్యోతి,ఉచిత గ్యాస్,రైతులకు రూ.2లక్షల రుణమాఫీ,సన్నొడ్లకు మద్దతు ధరతోపాటు బొనస్ రూ.5వందలు,వేలాదిగా యువతకు ఉద్యోగాల కల్పన,గత ప్రభుత్వంలో జీతాలు ఇవ్వలేని స్దితిలో ఉన్న క్రమంలో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తారీఖున జీతాల చెల్లింపులు చేస్తున్నామన్నారు.నెల్లికుదురు మండలంలోని మెచరాజుపల్లి గ్రామం ఇనుగుర్తి మండలంలోనే కొనసాగేలా ఎంపిడిఓ కార్యాలయానికి అనుమతి ఇస్తూ గెజిట్ ఇచ్చిందన్నారు.అతి త్వరలోనే పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మండలంలో కొత్తగా ఏర్పాటైన రాము తండకు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు.మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ నిర్వహించి విద్యార్దులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. .సిఎం రేవంత్‌రెడ్డి విద్యార్ధులకు డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచారని, నాణ్యమైన ఆహారంతోపాటు మెరుగైన విద్యను అందించాలని,ఎంపిసి,బైపిసి కోర్సులను ప్రవేశపెట్టడానికి తాము చొరువతీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిటి ఆకుల రవి,ఏఓ మహేందర్,మండల ప్రత్యేక అధికారి హరిప్రసాద్,డిసిసి ఉపాద్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి,గురుకుల ప్రన్సిపాల్ జయశ్రీ, మండల పార్టీ అద్యక్షులు కురెల్లీ సతీష్,నాయకులు బైరు అశోక్,చిన్నాల కట్టయ్య,గ్రామపార్టీ అద్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి,సొసైటీ,మార్కేట్ డైరెక్టర్లు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులైజ్ చేయాలి

నెల్లికుదురు,డిసెంబర్ 4, ప్రభాతవార్త



సమగ్రశిక్షలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులను అందర్ని రెగ్యులైజ్ చేయాలని మెపెంజర్ల సంఘం జిల్లా అధ్యక్షులు రత్నపురం యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ... విద్యాభివృద్ధికి గత 15సంవత్సరాలుగా సమగ్రశిక్షలో కాంట్రాక్టు పద్దతిలో విధులు నిర్వర్తిస్తున్నామని,ఈ క్రమంలో సమగ్రశిక్షలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులైజ్ చేయాలనే డిమాండ్‌లతో ఈ నెల 6,7 తేదిల్లో జిల్లా కేంద్రంలో రిలేనిరహారధీక్ష చేయబోతున్నామన్నారు.ఈ రెండు రోజులు ప్రభుత్వం నుండి ఏలాంటి స్పందన రాకపోతే ఈ నెల 9నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని,ప్రభుత్వం స్పందించి సమగ్రశిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుంటే తాము చేయబోతున్న సమ్మెకు సంబంధించిన సమ్మె నొటీసును స్దానిక ఎంఈఓ రాందాసుకు అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ సుధాకర్,కంప్యుటర్ ఆఫరేటర్ ఎచ్ ఉపేందర్,సిఆర్‌పి వీరస్వామి,జె కవిత,బి కవిత తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత విద్యా,వైద్యం అందించాలి

నర్సింహులపేట,డిసెంబర్ 4, ప్రభాతవార్త

పేదలకు ఉచిత విద్యా,వైద్యం అందించాలని ధర్మసమాజ పార్టీ నాయకులు కొమ్ము ఎల్లయ్య ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో డా.విశారదన్ మహారాజు ఆదేశాల మేరకు ధర్మసమాజపాటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 3వ రోజు రిలే నిరహారధీక్షలో ఆయన మాట్లాడుతూ...బిసి,ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఉచిత విద్య,వైద్యం,ఉపాధి,వ్యవసాయ భూమి,వసతి గృహాన్ని అందించాలనే ఐదు డిమాండ్లతో నిరహారధీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు సురుగు శ్రీకాంత్,రాపాక సుధాకర్,కొమ్ము రామకృష్ణ, రాజేష్, కరుణాకర్, శ్రీను, రవి, సైదులు, లక్ష్మినారాయణ, యాకన్న, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

దుగ్గొండి, డిసెంబర్ 4, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఏఐఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేషం అన్నారు. మండలంలోని గిర్నిబావిలో బుదవారం మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐఎఫ్‌టియు న్యూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలన్నారు. పాత రేట్లపైన 50 శాతం హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలన్నారు. రైస్‌మిల్లులలో దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేదించాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికుడికి నెలకు ఐదు వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికులు పనిచేయుచున్న పరిశ్రమలలో త్రాగునీటి విశ్రాంతి షెడ్లు నిర్మాణం చేపట్టాలన్నారు. కార్మికులకు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల నాయకులు పోషాలు, గాండ్ల కొమురయ్య, రవికుమార్, చిరంజీవి, తడుగుల బాబు, కుక్కముడి కట్టయ్య, సోనబోయిన ఐలయ్య, మాస కుమార్, మల్లేష్, శ్రీపతి రాములు, ఆనందం, సిరుపల్లి రవికుమార్, లింగయ్య, మోర్త రాజు, కుక్కముడి రవి, రాజేందర్, శరత్, రాజశేకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు బిజెపి నాయకులకు లేదు

నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త



కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చి కాంగ్రెస్ పార్టీ హామీల గుర్చి మాట్లాడితే సబమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ అన్నారు. బుదవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నర్సంపేట పట్టణ బిజెపి పార్టీ పత్రికా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పర్చుడం లేదని బిజెపి నాయకులు మాట్లాడడం చూస్తుంటే దొంగే దొంగ దొంగ అన్నట్లు హాస్యస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించే బిజెపి నాయకులు మూడవసారి ప్రధానమంత్రి పదవి చేపట్టిన నరేంద్రమోడి గత పది సంవత్సరాల క్రితమే మొదటిసారిగా ప్రధానమంత్రి పదవి చేపట్టే ముందు దేశంలో నల్లదనం వెనక్కి తీసుకువస్తానని ప్రతి సామాన్యుడి ఖాతాలో 15లక్షల రూపాయలు జమచేస్తానని సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని దేశ ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు బిజెపి నాయకులకు లేదన్నాని, ప్రెస్‌మీట్ ఎవరైనా పెట్టవచ్చు కాని దానికి ఒక ఆర్థం ఉంటే ఉండాలని ఆయన విమర్శించారు.




## సైబర్‌నేరాలపై పోలీసుల అవగాహణ

నెల్లికుదురు,డిసెంబర్ 4, ప్రభాతవార్త

నిత్యం ఎక్కడో ఓచోట వింటున్న సైబర్‌మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయడం కోసం ప్రతినెల మొదటి బుధవారం సైబర్ జాగరుకత దివస్ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.ఈ సదర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...సైబర్ మోసాలు,సైబర్ నేరాలకు వ్యతిరేఖంగా ఇంటర్నెట్ వినియోగదారులకు అవగాహణ కల్పించడం,చైతన్య పర్చడం ఈ కార్యక్రమం మఖ్యోద్దేశ్యం అన్నారు.ఈ క్రమంలో మండల కేంద్రంలోని భస్టాండ్ అవరణలోని ప్రజాకూడలిలో పోలీసులచే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

## ఓపెన్ 10వ,ఇంటర్‌లో ప్రవేశాల గడువుపెంపు

నెల్లికుదురు,డిసెంబర్ 4, ప్రభాతవార్త

ఓపెన్ 10వ తరగతితోపాటు ఇంటర్‌లో ప్రవేశాల గడువును ఈ నెల 11వరకు పొడగించినట్లు ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఎచ్‌ఎం,ఓపెన్ స్కూల్ కోఆర్డీనేటర్ సిఎచ్ జీవన్‌కుమార్ తెలిపారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...పాఠశాల మద్యలో బడిమానేసినవారు,రెగ్యులర్‌గా చదువుకోవడానికి వీలుకానివారు ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వివరాలకోసం స్టడిసెంటర్ నెం 9701575227,9908234819లను సంప్రదించాలన్నారు.

## వర్షాల వలన నష్టంపై కేంద్రటీం పరిశీలన

నెల్లికుదురు,డిసెంబర్ 4, ప్రభాతవార్త



వర్షాకాలంలో మండలంలో కురిసిన అతిబారీ వర్షాలకు నష్టపోయిన పంటలు,తెగిన రోడ్లు,కూలిన ఇండ్లు,విద్యుత్ నష్టంలను పరిశీలించడానికి కేంద్ర పరిశీలన టీం సభ్యులు ప్రదీఫ్,కుశాగ్రిలచే మండలంలోని ఆలేరు,రావిరాల గ్రామాల్లో పరిశీలించినట్లు స్దానిక తహాశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జినుకు మరియన్న,తొర్రూరు అర్‌డిఓ గణేష్,మండల వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మోపా ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ఒరుగంటి కవిత ఇటీవల క్యాన్సర్ వ్యాదితో మృతిచెందారు. మృతురాలి కుటుంబానికి బుదవారం మోపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ తెలంగాణ వరంగల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ముదిరాజ్ దాతల నుండి రూపాయలు 20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మోపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి మోపా అండగా ఉంటుందన్నారు. మృతురాలి పిల్లలకు రిష్మిత, ఉదయ్‌ల విద్యకు మోపా అనునిత్యం అండగా ఉంటుందన్నారు. మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి, తాళ్లపల్లి రవీందర్, జిల్లా నాయకులు, శ్రీనివాస్, ఎల్లబోయిన రాజు, రాజు, పులి రాజు, ఒరుగంటి తిరుపతి, కుమారస్వామి, సతీష్, నవీన్, దేవేందర్, వేణు, బండారి రాము, విష్ణు, స్వామి, నర్సయ్య, రఘుపతి, రాజ్‌కుమార్, ప్రశాంత్, ప్రసాద్, కృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బాలికల భద్రతే షీ టీం లక్ష్యం

**కేసముద్రం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

బాలికల భద్రతే లక్ష్యంగా షీ టీం పని చేస్తున్నదని మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద అన్నారు. మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించారు. పాఠశాలలో, బయట ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురి చేసినా, వేధించి ఇబ్బందికి గురిచేసినా తమకు ఫిర్యాదు చేయాలన్నారు. చిన్నచిన్న విషయాలకే బాలికలు ఆవేదనకు గురికావద్దని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని కోరారు. మహిళలకు, బాలికలకు ఆపద సమయంలో ఎలాంటి సహాయం కావాలన్నా షీ టీం వాట్సాప్ నంబర్‌కు (8712656935) సమాచారమివ్వాలన్నారు. మహిళలు, విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని అన్నారు. ప్రయాణాలు చేసేటపుడు టి-సేఫ్ యాప్ ఉపయోగించాలని, దాని వల్ల ప్రయాణం సురక్షితంగా ఉంటుందని అన్నారు. ఆకతాయిలు, అసాంఘిక



శక్తుల ద్వారా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఫిర్యాదులు చేసే వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. తమ వ్యక్తిగత, కుటుంబ సమాచారం, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో పెట్టవద్దన్నారు. మొబైల్ ఫోన్లలో వచ్చే అనవసరమైన లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడవద్దన్నారు. సైబర్ నేరాల బారిన పడితే టోల్‌ఫ్రీ నంబర్ 1930, ఇతరత్రా ఎలాంటి సమస్యలు ఎదురైనా డయల్ 100లను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ అవగాహన సమావేశంలో పిసి సుప్రజ, షీటీం సిబ్బంది అరుణ, రమేష్, స్కూల్ హెచ్ఎం నవీన్, పాఠశాల చైర్మన్ శిరీష, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**కేసముద్రం, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

వసతి గృహాలు, ఆదర్శ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్యప్రకాష్ కోరారు. మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాలను ఎస్ఎఫ్ఐ బృందం బుధవారం సందర్శించి అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఇటీవల పలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురై ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమవుతున్నారని ఆరోపించారు.



ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. రాష్ట్రంల ోని వివిధ విద్యాసంస్థల్లో ఫుడ్ పాం ఇజనింగ్‌కు గురైన వారికి ప్రభుత్వం మెరుగైన చికిత్స అందించాలని, భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బానోతు సింహాద్రి, భూక్య రాజేష్, చరణ్ పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో కస్తూర్బా విద్యార్థులక్డు అవగాహన సదస్సు

**కొత్తగూడ డిసెంబర్ 4 ప్రభాతవార్త**

మండలంలోని పోలారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో"అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ అమ్మాయిని రక్షించండి అమ్మాయిని చదివించండి బాలికలు వాళ్ళకి ఉన్న హక్కులను సద్వియోగము చేసుకోవాలని నేడు అమ్మాయిలకు, మహిళలకు రోజు రోజుకు వారిపై లైంగిక వేదింపులకు, హింసకు గురి అవుతున్నారని వారికి రక్షణ కరువైందని అమ్మాయిలు వారికి వారు సమస్యలను పరిష్కరించే విధముగా తల్లి తండ్రులు, సమాజం వారిని గుర్తించే విధముగా మలచుకోవాలని తల్లి తండ్రులు ఆడపిల్ల అంటె



గర్వముగా చెప్పుకునే విధముగా పేరు తీసుకురావాలని తెలియచేయదము జరిగింది బాల్య వివాహాలు గురించి, మరియు హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100, 1930 గురించి చెప్పదము అయినది. ఈ కార్యక్రమం లో తాత్కాలిక ప్రిన్సిపల్ లలిత గారు, పాఠశాల యాజమాన్యం, విద్యార్దులు మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ సౌజన్య, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా నిఘా ఏర్పాట్లు కట్టుదిట్టుం చేసిన : సీఐ బాబూరావు

**కొత్తగూడ డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు జరుగుతున్న మావోయిస్టు వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ గారి ఆదేశాల మేరకు సిఐ బాబురావు గారు గంగారం, కొత్తగూడ మండలాల్లో పటిష్టమైన భద్రత మరియు నిఘా ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఏజెన్సీలో విస్తృతంగా వాహనాల తనిఖీ, ఆర్ఓపి మరియు కల్వర్ట్



చెకింగ్ చేయడం జరిగిందన్నారు. సంఘవిద్రోహులు మరియు వారి కార్యకలాపాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఏజెన్సీ యువత మంచి ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా, మంచి ఉద్యోగ అవకాశాలను పొంది తమ జీవితాలను బాగుపరచుకోవాలని సూచించారు. దానికి సంబంధించి ఏ రకమైన సహాయ సహకారాలు అందించడానికైన పోలీస్ శాఖ తమకు ఎల్లవేళలా సహకరిస్తుందని చెప్పారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గాంజా మరియు గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని



సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, వాటి బారిన పడకుండా ఉండాలన్నారు. అలాగే స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనం అందించడం ద్వారా మరింత మంది విద్యార్థులను విద్యకు చేరువ చేయాలని, ఏజెన్సీలో అక్షరాస్యత పెంపొందేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. తిరుమల గండి గ్రామ యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేసిన : సిఐ బాబురావు ఏజెన్సీ యువతలో ఎంతోమంది మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం లేక మరియు ఆర్థిక వెనుకబాటువల్ల వారు సరైన అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఉన్నత అవకాశాలను పొందడానికి పోలీసు వారు ఎల్లవేళలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారని సిఐ బాబురావు గారు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు తిరుమల గండి గ్రామ యువతకు వాలీబాల్ కిట్ ను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం యువతతో వాలీబాల్ మ్యాచ్ ఆడిన సీఐ గారు, గ్రామస్తులతో ముచ్చటించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు శాంతి భద్రతలకు సంబంధించిన మరియు గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సై రవికుమార్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# వికలాంగులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**గూడూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాలో నిరుపేద వికలాంగులకు ప్రభుత్వం ఇందిరమ్మఇళ్లు మంజూరు చేసి కట్టించి ఇవ్వాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి విజ్ఞప్తి చేసారు. స్థానిక వికలాంగ పిల్లల భవిత కేంద్రం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలా మంది నిరుపేద వికలాంగులు పూరి గుడిసెల్లో నివసిస్తున్నారని, వారి దైన్య స్థితిని ప్రభుత్వం గుర్తించి వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పెన్షన్ల మొత్తాన్ని పెంచాలని, వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ అందివ్వాలని కోరారు. ఇచ్చే పెన్షన్లను ప్రతి నెల ఒకటవ తేదీనే ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో శీలం ఉమేష్, బాల్నె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గూడూరు మండలానికి ఎమ్మెల్యే

**గూడూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఈనెల 5న గూడూరు మండలంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే తన మండల పర్యటనలో భాగంగా గూడూరు, గోవిందాపురం గ్రామూఇల్లో ఏర్పాటు చేస్తున్న పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రారంభిస్తారని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నిలోఫర్ అజ్మీ తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ప్రీ స్కూల్ పిల్లలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా యూనిఫామ్స్ కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమాల అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని క్యాంపు కార్యాలయ వర్గాలు ప్రకటించాయి.

# ఇంచార్జి గా సిద్దబోయిన సంజీవ్.

**కొత్తగూడ డిసెంబర్ 3 ప్రభాత వార్త**

: ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మహా సభ లమ హబూబాబాద్ జిల్లా సమన్వయ ఇంచార్జి గా జిల్లాలోని కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన సిద్దబోయిన సంజీవ్ ను నియామకం చేసినట్లు తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ బుర్స పోచయ్య ప్రకటించారు. సిద్దబోయిన సంజీవ్




ఉమ్మడి రాష్ట్రం లో ఏర్పాటు నుంచి తుడుందెబ్బ కార్యకర్త గా నాయకునిగా చురకైన పాత్ర పోషిస్తూ సంఘ నియమావలికి కట్టు బడి పని చేస్తూ వస్తున్నందున ఆయన గత 27 ఏళ్లుగా తుడుందెబ్బ నిర్మాణంలో పని చేస్తూ ఆదిలాబాద్ బాద్ నుండి శ్రీకాకుళం వరకు సుపరిచితునిగా ఉంటూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ లో కొనసాగుతున్నందున ఆయనకు ఈ భాద్యతలు ఇస్తున్నట్లు తెలిపారు. ఇట్టి ఎన్నికను ఉద్దేశించి సంజీవ్ మాట్లాడుతూ తన పై పెట్టిన ఈ బాత్యతను సక్రమంగా వినియోగం చేసుకుంటూ ఉద్యమ నిర్మాణానికి కట్టుబడి పని చేస్తానని రాష్ట్ర నాయకత్వంకు నాకు ఈ భాద్యతలు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియచేస్తున్నాను అని తెలిపారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

**కొత్తగూడ డిసెంబర్ 04 ప్రభాతవార్త**

ద్విచక్ర వాహనం అదుపుతప్పి జిట్టబోయిన సమ్మయ్య 45 అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని ఎంచగ ూడెం క్రాస్ రోడ్ వద్ద జరిగింది. గ్రామస్తుల వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి. సమ్మయ్య స్వగ్రామం సాది రెడ్డిపల్లి నుండి ద్విచక్రం వాహనం స్కూటీపై పొలం వద్దకు వెళు తుండగా అదుపుతప్పి పడి పోవడంతో తలకు బలమైన గాయం తాగడంతో అక్కడక్కడే మృతి చెందాడు. నిజానికి భార్య, కుమారుడు ఉన్నారు.



# ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏకో పార్కు..

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ఏకో పార్కు వినియోగంలోకి రావడం సంతోషం**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ ఏకో పార్క్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అటవీ శాఖ అధికారి నవీనన రెడ్డి ప్రారంభించారు. ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా అటవీశాఖ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అటవీ అధికారి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..స్థలం జిల్లాకు తలమానికమని, రెవెన్యూ భూమిపి అప్పటి అధికారి వ్యక్తిగతంగా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని భూకబ్జా భారినపడకుండా కాపాడమని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మాట్లాడుతూ..ఏకో పార్కు వినియోగంలోకి రావడం చాలా సంతోషమని అన్నారు. డిసెంబర్ అనుండి 9వ తేదీ వరకు జరుగనున్న ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ వేడుకలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9వ తేదీ వరకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అటవీ అధికారి నవీన్ రెడ్డి మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణకు ముందడుగు వేసినట్లు తెలిపారు. ప్రజలకు వాకింగ్ ట్రాకన వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా పార్క్‌ను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం అటవీశాఖ నిర్వహించిన పోటీల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, ఆర్డీఓ మంగిలాల్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





## యువతకు పెద్ద ఎత్తున ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది..

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

రాష్ట్ర ప్రభుత్వం యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. యువ వికాసం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్-4 ఎంపికైనా అభ్యర్థులకు పెద్దపల్లి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపట్టిందని అన్నారు. గ్రూప్-4కు ఎంపికైన అభ్యర్థులు విధుల నిర్వహణలో అంకితభావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తూ శుబాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈసందర్భంగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, నోడల్ అధికారి అవినాష్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## 7న జిల్లాలో పాల్గొననున్న రాష్ట్ర మంత్రులు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఈనెల 7వ తేదీన రాష్ట్ర మంత్రులు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రజాపాలన విజయోత్సవ సభలో



పాల్గొననున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేయనున్న ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ సభాస్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్అండ్‌బి, మున్సిపల్ అధికారులతో పాటు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలపై ప్రతిపక్షాలకు బాదేంటి

**- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*జనగామ, డిసెంబరు4 ప్రభాతవార్త :*

ప్రజాభీష్టం మేరకు ప్రజాపాలన నిర్వహిస్తూ ప్రజలతో మమేకం అవుతూ ప్రజలతో గత సంవత్సర కాలంగా జరిగిన అభివృద్ధి పనులను పంచుకోవడానికి ప్రజాపాలన విజయోత్సవాలు జరుగుతుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శిస్తున్నారని జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రతిపక్షాల తీరుపట్ల మండిపడ్డారు. పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో పెడితే కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందినకాడికి దోచుకొని రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారన్నారు. సొంతలాభం చూసుకొని ప్రజలకు ఏం చేయక ఎవరైనా ప్రజలకు ఎందుకు పనులు చేయడం లేదని అడిగిన వారిపై నిర్ధాక్షిణ్యంగా కేసులుపెట్టి నయా నిజాం అవతారమెత్తి ప్రజలను భయాందోళనకు గురిచేసిన సంఘటనలు ఎన్నో అన్నారు. కేటీఆర్, హరీష్‌రావు ఇద్దరూ పోటీపడి విదేశాలలో ఇన్వెస్ట్‌మెంట్ పెట్టారని, అలాంటి వారు ఈరోజు ప్రజలకోసం మాత్రమే పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. బీజేపీ నాయకులు కొందరు కావాలని అప్పుడప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలలో కొంత గుర్తింపు వస్తుందని విమర్శిస్తున్నారు తప్ప కేంద్రంలో అధికారంలోకి ఉండి నిధులు తెచ్చిరాష్ట్రాన్ని ఎందుకు అభివృద్ధి పథంలో భాగస్వాములు కాలేకపోతున్నారన్నారు. ఈనెల 1నుంచి 9వ తేదీవరకు జరిగే ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో అందరు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నాసీ రకం భోజనానికి నిర్వాహకులే బాధ్యులు

**-శుభ్రత పాటించాలంటూ ఎమ్మెల్యే హెచ్చరిక**

*చెన్నారావుపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

మధ్యాహ్నభోజనం నిర్వాహణలో నాణ్యత లోపిస్తే అందుకు నిర్వాహకులే బాధ్యులని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాలను ఎమ్మెల్యే బుదవారం ఆకస్మికంగా సందర్శించారు. నేరుగా వంటశాల వద్దకు వెళ్లి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అలాగే వంటకు ఉపయోగించే సామాగ్రిని సైతం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉపాధ్యాయులతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులకు పలు సలహాలు, సూచనలు అందిస్తూ హెచ్చరించారు. వంట గది ప్రాంతం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలన్నారు. అపరిశుభ్రత మూలంగానే విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం జారి చేసిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందివ్వాలన్నారు. పౌష్టికాహారంలో ఎప్పుడు రాజీపడవద్దన్నారు. ప్రస్తుతం పలు చోట్ల మధ్యాహ్నభోజనం మూలంగా విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నందున ఇక్కడ అలాంటివి జరగకుండా చూసుకోవాలన్నారు. ఇందుకు నిత్యం ఆయా పాఠశాలలు గురుకులాల హెచ్ఎంలు ప్రిన్సిపాల్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అలాగే గురుకులంలో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అనుకూలంగా నూతన వంటశాల నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మొగిళి వెంకటరెడ్డి, సిద్దెన రమేష్, బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.





## ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు సందెల సునీల్ కుమాం

*డిసెంబర్ 4, ప్రభాతవార్త బాలసముద్రం :*

స్వరాష్ట్రం,స్వపరిపాలన,నీళ్ళు, నిధులు,నియామకాలు, ఆత్మగౌరవ నినాదాలతో బలిదశ తెలంగాణ ఉద్యమం ఉగ్రూతలూగిందని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సందెల సునీల్ కుమార్ అన్నారు. హనుమకొండలోని హరిత హోటల్లో ఏర్పాటు చేసిన ‌టువంటి ఉద్యమకారుల సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ముందుగా మలిదశ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా అమరుడైనటువంటి శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సందెల సునీల్ కుమార్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలు ఉద్యమంలో పాల్గొన్నాయి.తొలి దశ ఉద్యమంలో 369 మంది అమరులు కాగా, మలిదశ ఉద్యమంలో సుమారు 1300 మంది అమరులయ్యారన్నారు. 2017 వ సంవత్సరంలోనే ఉద్యమకారుల సంఘాన్ని స్థాపించి అనేక కార్యక్రమాలు చేపట్టామని ఆయన అన్నారు. ఉద్యమకారులకు జరుగుతున్నటువంటి అన్యాయాల పైన ఎప్పటికప్పుడు పోరాటం చేస్తున్నామని, దీనికి అందరూ ఉద్యమకారులు కలిసి రావాలని



అన్నారు.కొన్ని ఉద్యమ సంఘాలు,ఉద్యమ ఫోరామ్ ల పేరుతో కొత్తగా కొన్ని సంఘాలు పుట్టుకొచ్చి, నిజమైన ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందని అన్నారు.మలి దశ ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారులంతా ఒకే వేదిక పైకి కలిసి రావాలనేటువంటి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం నాయకులు గుర్రం రఘు,అల్లా బాబు,కాశ బోయిన యాకన్న,ఇమ్మడి రవీందర్,గజ్జి సంతోష్,ముద్దసాని వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నరసింహారెడ్డి,సమ్మన్న,కక్కెర్ల వెంకన్న,ఎడవెల్లి దండయ్య, ఓదెల సమ్మయ్య యాదవ్,కమ్మగాని రమేష్,శంకర్ రావు,కోదండరాం,తుప్పరి పరశురాములు, దూడ మొగిలి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పదవతరగతి మిత్రులు

*పర్వతగిరి, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన పెండ్యాల సుమన్ గత అక్టోబర్



నెలలో అనారోగ్య కారణంతో మరణించగా అతనితో కలిసి పదో తరగతి చదువుతున్న తోటి మిత్రులు ఆయన కుటుంబానికి అండగా నిలి చారు.మృతుడు పెండ్యాల సుమన్‌కు మూడు సంవత్సరాల వయసు గల కూతురు ఉంది.సుమన్ కూతురు యోగక్షేమాల కోసం పదో తరగతి మిత్రులు మానవత్వంతో సుమన్ కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో సుకన్య యోజన సమృద్ధి పథకం కింద 95000 రూపాయలు ఫిక్సెడ్ డిపాజిట్ చేసి ఆ బాండ్‌ని సుమన్ భార్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగపురి శివప్రసాద్, జంగ వీరమల్లు, మధ్యబోయిన సంతోష్, రాంబాబు, రత్నాకర్, మిగతా పదవ తరగతి మిత్రులు అలాగే పెండ్యాల సుమన్ సోదరుడు కిషోర్ మిత్రులు మద్దెల సంతోష్, తోట సాయి, నాగపురి శ్రీకాంత్, ఇతర మిత్రులు పాల్గొన్నారు.ఆపదలో ఉన్న మమ్ములను ఆదుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా సుమన్ భార్య రజిత కృతజ్ఞతలు తెలియజేశారు.

## బంగ్లాదేశ్ లోని హిందూ ఆలయాలను ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

..

*డిసెంబర్ 4 ప్రభాతవార్త బాలసముద్రం*

:బంగ్లాదేశ్ లో హిందువులపైన జరుగుతున్న దాడులకు మరియు ఇస్కాన్ స్వామి చిన్మయ కృష్ణదాస్ అరెస్టుకు నిరసనగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి, వరంగల్ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఉదయం 11 గంటలకు స్తానిక వేయి స్తంబాల ఆలయం నుండి ప్రారంభమై హన్మకొండ పెట్రోల్ పంప్ వద్ద గల అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది. అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన సభలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి బాధ్యులు ర్యాలీ కి వచ్చిన హిందువులను ఉద్దేశించి మాట్లాడారు. సమితి అధ్యక్షులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, బంగ్లాదేశ్ లోని హిందువులపై గత కొంతకాలంగా అక్కడి ప్రభుత్వము అనేక రకాలుగా దాడులు జరుపుతుందని, అక్రమంగా అక్కడి హిందువులను అరెస్టులు చేసి చిత్ర హింసలు పెడుతున్నారని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చెసెలా భారత ప్రభుత్వము జోక్యం చేసుకోవాలని అన్నారు. బంగ్లాదేశ్ లోని కిశోరగంజ్ లో 21 ఏళ్ల హిందూ యువకుడు హృదయ రవి దాస్ను తీవ్రంగా కొట్టి చంపడం దారుణం అని అన్నారు. నవంబర్ 15, 2024న హృదయ రవి ను బంగ్లాదేశ్ సైన్యం శిబిరానికి తీసుకెళ్లి చితకబాది చంపడం దారుణం




అని అన్నారు.హిందూ ఆలయ భూములను కాపాడాలిబంగ్లాదేశ్ లోని సిల్హెట్ జిల్లాలో హిందువులపై దాడి ఘటన వెలుగు చూసిందని, అక్కడ దుండగులు ఆలయ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారని, దీని తరువాత, పూజారి మరియు సాధువులు నిరసన తెలపడంతో, అక్కడి అల్లరి మూకలు సాధువులను కొట్టడం హేయమయిన చర్య అని అన్నారు. హిందువుల కోసం పోరాడినందుకు దేశ ద్రోహం కేసా అని ప్రశ్నించారు. హిందువులపై కుట్రలు, దాడులకు పాల్పడుతున్న బంగ్లాదేశ్ నేత మహ్మద్ యూనస్ కు లభించిన నోబుల్ శాంతి బహుమతిని రద్దు చేయాలని అన్నారు.ఈ ర్యాలీలో ఇస్కాన్ సంస్థ సభ్యులు, అయ్యప్ప సేవా సమితి, హనుమాన్ సేవా సమితి, మార్వాడి సేవా సమితి, పతంజలి సంస్థ బాధ్యులు, వికాస తరంగిణి, ఇషా ఫౌండేషన్ బాధ్యులు, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు మరియు ఇతర సభ్యులు, హిందూ ధార్మిక సంస్థల నేతలు, దేవాలయ కమిటీలు, హరి హర క్షేత్రం బాధ్యులు 3000 కు పైగా పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత.

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 4*



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన గారే పూలమ్మ ఇటీవల వారి కుమార్తె కు కళ్యాణ్ లక్ష్మి చెక్కు తొర్రూరు క్యాంప్ ఆఫీసులో స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు ఉల్లెంగల యాదగిరి, భూక్య సమ్మయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మండల యూత్ నాయకులు బొమ్మర కళ్యాణ్ గౌడ్ ,గ్రామ ప్రధాన కార్యదర్శి సోదేపు శ్రీనివాస్, మండల నాయకులు పాల్గొన్నారు

## సిపీ సారు చల్లా విష్ణువర్ధన్ రెడ్డితో ప్రాణహాని ఉంది

### రక్షణ కల్పించాలని బాధితుల ఆవేదన.

*శాయంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త,*

అయ్యా సిపీ సారు చల్లా విష్ణువర్ధన్ రెడ్డి అనే పోలీసు కానిస్టేబుల్ తో మాకు ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించాలని చల్లా అశోక్ రెడ్డి అతని భార్య రమ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాయంపేట మండలం వసంతాపూర్ గ్రామానికి చెందిన బాధితులు చల్లా అశోక్ రెడ్డి, రమ తెలిపిన వివరాల ప్రకారం గత 40 ఏళ్ల క్రితం కొప్పుల శివారులోని పెద్ద చెరువు సమీప ప్రాంతంలో సర్వే నెంబర్ 445లో రెండు ఎకరాల భూమిలో వరి పంట వేసుకొని నాటి నుండి నేటి వరకు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. అయితే గత వారం రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన చల్లా విష్ణువర్ధన్ రెడ్డి అనే పోలీస్ కానిస్టేబుల్ కొంతమంది వ్యక్తులతో కలిసి మా భూమిలో అక్రమంగా చొరబడి చేతికొచ్చిన పంట పొలాన్ని కోసి మొత్తం ధ్వంసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశార ు.మేము అడిగితే చంపుత ానని బెదిరిస్తూ భయభ్రాంత ులకు గురిచేస్తున్నాడని వెల్లడించారు. భూమి నాదని నీకు దిక్కున్న చోట చెప్పుకొమ్మని భూమిలో అడుగు పెడితే చంపేస్తానని బెదిరించినట్లు వాపోయారు. రక్షణ కోసం నవంబర్ 26వ మంగళవారం రోజు 100 డైల్ చేశామని చెప్పారు.ఇదే విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు స్పందించి విచారణ జరుపుత ున్నట్లు తెలుపుతున్నారు. పరకాల



ఏసీపీ మాసారే అని బెదిరింపులకు గురిచేస్తూ నా ఫిర్యాదును పట్టించుకోకుండా చేస్తున్నాడని అన్నారు.గతంలో పలుమార్లు అకారణంగా గొడవకు దిగితే తహసిల్దార్, పోలీసుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.భూమికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, పట్టా పాస్ బుక్ కూడా ఉన్నాయన్నారు.వరి పంట చేను ధ్వంసం చేసిన చల్లా విష్ణువర్ధన్ రెడ్డి పోలీస్ కానిస్టేబుల్ పై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుని నష్టపరిహారం తో పాటు పోలీసులు తమకు రక్షణ కల్పించాలని కోరారు..... స్థానిక ఎస్సై ని వివరణ కోరగా చల్లా అశోక రెడ్డి ఫిర్యాదు పై విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. వీరిపై గతంలో భూతగాధ కేసులు ఉన్నాయని చెప్పారు. రెవెన్యూ రికార్డు పరిశీలన పై పరకాల ఏసీపీ ఆధ్వర్యంలో విచారణ జరుగుతున్నట్లు పేర్కొన్నారు.....

## నేడు బస్సు భవన్ కి తరలి రండిఆర్టీసీ వరంగల్ రీజియన్ జాక్ పిలుపు

*డిసెంబర్ 4, ప్రభాతవార్త బాలసముద్రం*

:నేడు బస్సు భవన్ కి యూనియన్లకు అతీతంగా అధిక సంఖ్యలో తరలిరావాలని వరంగల్ రీజినల్ జాక్ నాయకులు ఎం శ్రీనివాస్, సిహెచ్ యాక స్వామి, జిఎస్ పానీలు ఒక ప్రకటనలో కోరారు. దీర్ఘకాలికంగా ఆవిష్క ృతం కాని కార్మిక సమస్యలపై ప్రభుత్వానికి రాష్ట్ర జాక్ నాయకత్వన ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని, తప్పనిసరి పరిస్థితిలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు బస్సు భవన్ ముట్టడికి రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు లో భాగంగా రీజియన్ లోని కార్మికులు యూనియన్లకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వరంగల్ రీజనల్ జాక్ నాయకులు ఎం శ్రీనివాస్, సిహెచ్ యాక స్వామి, జిఎస్ పానీయాలు ఒక ప్రకటనలో కార్మికులను కోరారు.

## మండలంలో నిర్వహిస్తున్న సీఎం కప్ ను విజయవంతం చేయాలి

*తుర్కపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

ఈనెల 7 నుండి 12వ తేదీ వరకు మండలంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 ను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి కోరారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఈనెల 7 నుండి 8వ తేదీ వరకు నిర్వహించి ఇందులో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను 10,11,12 వ తేదీల్లో మండల స్థాయి తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ ఆవరణలో ఆడించి అందులో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు .ఫుట్బాల్ సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్, కబడ్డీ సీనియర్స్ మెన్స్ అండ్ ఉమెన్స్, కోకో సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్, వాలీబాల్ జూనియర్ బాయ్స్ గర్ల్స్ అండర్ 18 అథ్లెటిక్స్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్, ట్రై అదాలిన్ కిడ్స్, జావెలిన్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్, వయస్సు 14 నుండి 20 సంవత్సరాలు, సీనియర్ మేన్స్ అండ్ ఉమెన్స్ ఓపెన్ కేటగిరి 100 మీటర్స్, 400 మీటర్స్, లాంగ్ జంప్ షాట్ ,పుట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు రిజిస్ట్రేషన్ ఆన్లైన్ ద్వారా చేసుకోవాలని తెలిపారు అని ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ ఎంపీఓ వెంకటేశ్వర్లు ,వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, చంద్రమోళి, రమేష్ రెడ్డి, కవిత, రామ్మోహన్ ,ధనలక్ష్మి, పాల్గొన్నారు

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను సత్కరించిన అధ్యక్షురాలు

*రాజాపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

టిఆర్ఎస్ పోలీస్ బ్యూరో సభ్యులు ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ను టిఆర్ఎస్ రాజపేట మండల మహిళా విభాగ0 అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి శాలువాతో సత్కరించారు. బుధవారం ఆమె తెలిపిన వివరాల ప్రకారం గురుకులాల బాట కా౦్యక్రమంలో భాగంగా రాజపేటకు వచ్చిన సందర్భంగా స్వాగతం పలుకుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, ఎర్ర గోకుల జస్వంత్, రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, నాగిర్తి గోపి తదితరులున్నారు.

